# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | ఆదివారం 16 మార్చి, 2025 | సంపుటి : 04 / సంచిక : 43/ పేజీలు : 8 / వెల : రూ.5/-




భద్రాచలంలో వైభవంగా తలంబ్రాల వేడుక..

## ప్రధాని మోదీని కలవడంలో రాజకీయం ఏముంది?


- దిల్లీ పర్యటన పేరుతో ఎలాంటి దుబారా చేయడం లేదు
- ప్రధాని, కేంద్ర మంత్రివర్గం నిర్ణయాలు రాష్ట్రాల అభివృద్ధికి దోహదపడతాయి
- ...అందువల్ల కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగించాలి
- కేవలం రాష్ట్ర ప్రయోజనాల కోసమే ప్రధాని మోదీని కలిశా.. ప్రధానిని గౌరవించే విజ్ఞత మాది
- రాజకీయాలకు వచ్చినప్పుడు నేను కాంగ్రెస్ నేతను..ఆయన భాజపా నాయకుడు
- అవరసమైతే మహేశ్వర్‌రెడ్డిని దిల్లీ తీసుకెళ్తాం..కిషన్‌రెడ్డిని నాలుగు సార్లు కలిశాం
- నిర్మలాసీతారామన్, అమిత్ షాలను కూడా కలిశాం : సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:** దిల్లీ పర్యటన పేరుతో ఎలాంటి దుబారా చేయడం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్రమోదీ రాష్ట్రాల సీఎంలకు పెద్దన్న లాంటివారని.. ఆయన్ను తాను కలవడంలో రాజకీయం ఏముందని ప్రశ్నించారు. ప్రధాని, కేంద్ర మంత్రివర్గం నిర్ణయాలు రాష్ట్రాల అభివృద్ధికి దోహదపడతాయని.. అందువల్ల కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగించాలన్నారు. కేవలం రాష్ట్ర ప్రయోజనాల కోసమే ప్రధాని మోదీని కలిశానని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. "ప్రధానిని గౌరవించే విజ్ఞత మాది. రాజకీయాలకు వచ్చినప్పుడు నేను కాంగ్రెస్ నేతను.. ఆయన భాజపా నాయకుడు. అవరసమైతే మహేశ్వర్‌రెడ్డిని దిల్లీ తీసుకెళ్తాం. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని నాలుగు సార్లు కలిశాం. నిర్మలాసీతారామన్, అమిత్ షాలను కూడా కలిశాం" అని సీఎం వివరించారు.

..2వ పేజీలో

## 2 భానుడు భగభగలు

### బాబోయ్ ఎండలు..తెలుగు రాష్ట్రాలకు బిగ్ అలర్ట్..




తెలుగు రాష్ట్రాల్లో రోజురోజుకూ ఎండలు మండి పోతు న్నాయి. భానుడు భగభగలతో పలు జిల్లాల్లో ఉష్ణోగ్రలు 41 డిగ్రీలు దాటుతున్నాయి. శనివారం, ఆదివారం అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ మేరకు హైదరాబాద్, అమరావతి వాతావరణ కేంద్రాలు కీలక ప్రకటనలు విడుదల చేశాయి.

## అమెరికాలో మోదీకి గుంతలు.. కనిపించకూడదనుకొన్నా..

అమెరికా రాజధాని నగరాన్ని అత్యంత సురక్షితంగా, సుందరంగా తీర్చి దిద్దుతామని అధ్యక్షుడు ట్రంప్ పిలుపునిచ్చారు. ఈ మేరకు న్యాయశాఖ నిర్వహించిన కార్యక్రమంలో వ్యాఖ్యలు చేశారు.

### రాజధాని వాషింగ్టన్ డీసీని సుందరంగా తీర్చిదిద్దుతున్నా..

- మేం మా నగరాన్ని శుభ్రం చేస్తున్నాం...నేరాలు లేకుండా చూసుకుంటాం
- ఇక్కడ రాసే రాతలను చెరిపేస్తాం. ఇప్పటికే గుడారాలను తొలగిస్తున్నాం..
- వాషింగ్టన్ డీసీని నేర రహిత రాజధానిగా మార్చనున్నాం
- ప్రజలు ఎవరైనా ఇక్కడికి వచ్చినప్పుడు వారు
- ఎలాంటి నేరాల బారినపడకుండా చూసుకుంటాం
- ఎప్పుడూ లేనంత శుభ్రంగా, మెరుగ్గా, సురక్షితంగా తీర్చిదిద్దుతాం
- పూర్తిస్థాయిలో మార్చేందుకు మాకు ఎక్కువ సమయమేమీ పట్టదు : ట్రంప్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి అనూహ్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో మరోసారి కీలక వ్యాఖ్యలు చేస్తున్నారు. తనతో భేటీ అయ్యేందుకు అమెరికాకు వచ్చిన భారత ప్రధాని మోదీ, ఇతర ప్రపంచ నేతలకు టెంట్లు, గ్రాఫిటీ (రాతలు), గుంతలు కనిపించకూడదనుకొన్నామన్నారు. ఇందులో భాగంగా రాజధాని వాషింగ్టన్ డీసీని సుందరంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. "మేం మా నగరాన్ని శుభ్రం చేస్తున్నాం. నేరాలు లేకుండా చూసుకుంటాం. ఇక్కడ రాసే రాతలను చెరిపేస్తాం. ఇప్పటికే గుడారాలను తొలగిస్తున్నాం. దీనిపై అధికారులతో కలిసి పని చేస్తున్నాం. ఈ విషయంలో వాషింగ్టన్ డీసీ మేయర్ మెరుగైన పనితీరు చూపించారు. స్టేట్ డిపార్ట్‌మెంట్ ఎదురుగా చాలా టెంట్లు ఉన్నాయని మేం చెప్పగానే వాటిని తొలగించారు. ప్రపంచం మొత్తం చర్చించుకునేలాంటి రాజధానిని మేం కోరుకుంటున్నాం" అని ట్రంప్ వెల్లడించారు. "భారత ప్రధాని, ఫ్రాన్స్ అధ్యక్షుడు, యూకే ప్రధాని వీరంతా ఇటీవల అమెరికాకు వచ్చారు. వారు వచ్చినప్పుడు టెంట్లు, గ్రాఫిటీ, విరిగిన బారికేడ్లు, రోడ్లపై గుంతలు ఉండకూడదనుకున్నాను. అలాగే అవి లేకుండా సుందరంగా మార్చగలిగాం. వాషింగ్టన్ డీసీని నేర రహిత రాజధానిగా మార్చనున్నాం. ప్రజలు ఎవరైనా ఇక్కడికి వచ్చినప్పుడు వారు ఎలాంటి నేరాల బారిన పడకుండా చూసుకుంటాం. ఎప్పుడూ లేనంత శుభ్రంగా, మెరుగ్గా, సురక్షితంగా తీర్చిదిద్దుతాం. పూర్తిస్థాయిలో అలా మార్చేందుకు మాకు ఎక్కువ సమయమేమీ పట్టదు" అని అన్నారు. ఫిబ్రవరిలో ప్రధాని మోదీ అమెరికాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ట్రంప్-మోదీ ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొన్నారు. ఆయన రెండోసారి అధ్యక్ష పదవి చేపట్టిన వారాల వ్యవధిలోనే పలు దేశాల నాయకులతో సమావేశమయ్యారు. ఇజ్రాయెల్, జపాన్ ప్రధానులు, జోర్డాన్ రాజుతో భేటీ అయ్యారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగింపు దిశగా ప్రయత్నాలు జరుగుతోన్న తరుణంలో పలువురు అధినేతలు రానున్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ స్పందన వచ్చింది.

## నోటికొచ్చింది మాట్లాడి.. పోస్టులు పెడితే తోడ్కలు తీస్తా..!!

- భూభారతిని తీసుకొచ్చి పేదల భూములను పేదలకు ఇవ్వాలని
- ప్రయత్నం చేస్తున్నందుకు తనపై కోపం పెంచుకుంటున్నారా?
- అసలు తనపై అక్కసు వెళ్లగక్కాల్సిన అవసరం ఏమొచ్చింది
- పెయిడ్ ఆర్టిస్టులను తీసుకొచ్చి పార్టీ ఆఫీసులో పెడుతున్నారు
- వాళ్లు రికార్డు చేసి సోషల్ మీడియాలో పెడితే పోలీసులు కేసు పెట్టారు
- వారు సామాజిక మాధ్యమాల్లో పెట్టిన భాషను ఒకసారి చూడండి
- అసలు జర్నలిస్టు అంటే ఎవరు?అని నేను అడగాలనుకుంటున్నా..
- ఎవరు పడితే వాళ్లు ఒక ట్యూబ్ (ఛానెల్) పట్టుకొని
- ఇష్టారాజ్యంగా మాట్లాడితే వాళ్లు జర్నలిస్టులు అవుతారా?
- ప్రజా జీవితంలో ఉన్నాం కాబట్టి ఓపిక పడుతున్నాం..
- ముఖ్యమంత్రిగా చెబుతున్నా.. ఒక్కొక్కరి తోడ్కలు తీస్తా.
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసహనం

2 లో



హైదరాబాద్: గత కొన్ని రోజులుగా 'భూ భారతి' పేరుతో తనపై సోషల్ మీడియాలో ఇష్టానుసారం పోస్టులు పెట్టిన అంశంపై అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనానికి గురయ్యారు. భూభారతిని తీసుకొచ్చి పేదల భూములను పేదలకు ఇవ్వాలని ప్రయత్నం చేస్తున్నందుకు తనపై కోపం పెంచుకుంటున్నారా? అని ధ్వజమెత్తారు. అసలు తనపై అక్కసు వెళ్లగక్కాల్సిన అవసరం ఏమొచ్చిందని అసెంబ్లీ వేదికగా ప్రశ్నించారు.



## 47 ఏళ్ల క్రితం.. ఇదే రోజు తొలిసారిగా అసెంబ్లీలోకి అడుగుపెట్టా

: సీఎం చంద్రబాబు

**తణుకు:** పశ్చిమగోదావరి జిల్లా తణుకులో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటిస్తున్నారు. నూలి గ్రౌండ్స్‌లో తణుకు నియోజకవర్గ తెదేపా కార్యకర్తలు, ముఖ్యనాయకులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా తన రాజకీయ అనుభవం గురించి చెప్పాలని ఓ వ్యక్తి అడిగిన ప్రశ్నకు సీఎం చంద్రబాబు సమాధానం చెప్పారు

..2లో

## అది వ్యతిరేకించడం కాదు..! పవన్‌కు ఎవరైనా చెప్పండి ప్లీజ్..!

జనసేనానికి ప్రకాశ్ రాజ్ కౌంటర్



జనసేన ఆవిర్భావ సభలో పవన్ కళ్యాణ్ హిందీ భాషపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. తమిళనాడులో హిందీ వ్యతిరేకతను ఆయన ప్రస్తావించగా, తమిళ సినిమాలను హిందీలో డబ్ చేయకూడదని, అన్ని భాషలకు ప్రాధాన్యత ఉండాలని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలకు డీఎంకే నేతలు, ప్రకాష్ రాజ్ వంటి వారు కౌంటర్ ఇచ్చారు.

# ఇది ప్రజా ప్రభుత్వం..!!

రాష్ట్రాన్ని వైకాపా పూర్తిగా విధ్వంసం చేసి వెళ్లిందని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. తాము అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనతో ముందుకెళ్తున్నామని చెప్పారు.

## సమస్యలు వినేందుకే వచ్చా..

### రాష్ట్రాన్ని వైకాపా పూర్తిగా విధ్వంసం చేసి వెళ్లింది

### తాము అభివృద్ధి, సంక్షేమం సుపరిపాలనతో ముందుకెళ్తున్నాం

- గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఎప్పుడైనా ప్రజల్లో తిరిగారా?
- ప్రజల్లోకి వస్తే పరదాలు కట్టుకుని వచ్చేవారు
- విమానంలో వస్తే చెట్లను నరక్కుంటూ వచ్చేవాళ్లు
- ప్రజల సమస్యలు వినేందుకు కనీసం మాట్లాడనిచ్చేవారు కాదు
- పరిపాలనలో సంస్కరణలు తేవాలన్నదే మా ఏకైక లక్ష్యం
- గత ప్రభుత్వం పది లక్షల కోట్ల అప్పు మనకు మిగిల్చి వెళ్లింది
- అప్పు తీర్చడంతోపాటు వడ్డీ కూడా కట్టాల్సి వస్తోంది
- గత సీఎం కనీసం మురికి కాల్వల్లో పూడిక కూడా తీయించలేదు
- జగన్ 45 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చారు
- స్వచ్ఛాంధ్ర కోసం ప్రతిఒక్కరూ కంకణం కట్టుకోవాలి
- పరిసర ప్రాంతాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- పేదల పింఛన్లు రూ.3 వేల నుంచి రూ4 వేలకు పెంచాం
- దివ్యాంగులకు పింఛన్ రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పెంచాం
- చరిత్రలో తొలిసారిగా మధ్యతరగతి కుటుంబాలకు బీమా కల్పిస్తున్నాం
- స్వర్ణాంధ్ర 2047 పేరుతో ఒక స్పష్టమైన విధానం తీసుకొచ్చాం
- ప్రజల తలసరి ఆదాయం పెంచేందుకు కృషి చేస్తున్నాం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



**తణుకు :** రాష్ట్రాన్ని వైకాపా పూర్తిగా విధ్వంసం చేసి వెళ్లిందని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. తాము అభివృద్ధి, సంక్షేమం సుపరిపాలనతో ముందుకెళుతున్నామని చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకులో చంద్రబాబు పర్యటించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. "గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఎప్పుడైనా ప్రజల్లో తిరిగారా? ప్రజల్లోకి వస్తే పరదాలు కట్టుకుని వచ్చేవారు. విమానంలో వస్తే చెట్లను నరక్కుంటూ వచ్చేవాళ్లు. ప్రజల సమస్యలు వినేందుకు కనీసం మాట్లాడనిచ్చేవారు కాదు. మాది ప్రజా ప్రభుత్వం.. ప్రజల సమస్యలు వినేందుకే వచ్చా. పరిపాలనలో సంస్కరణలు తేవాలన్నదే మా ఏకైక లక్ష్యం. గత ప్రభుత్వం పది లక్షల కోట్ల అప్పు మనకు మిగిల్చి వెళ్లింది. అప్పు తీర్చడంతోపాటు వడ్డీ కూడా కట్టాల్సి వస్తోంది. గత సీఎం కనీసం మురికి కాల్వల్లో పూడిక కూడా తీయించలేదు. జగన్ 45 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చారు. స్వచ్ఛాంధ్ర కోసం ప్రతిఒక్కరూ కంకణం కట్టుకోవాలి. పరిసర ప్రాంతాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలి" "పేదల పింఛన్లు రూ.3 వేల నుంచి రూ4 వేలకు పెంచాం. దివ్యాంగులకు పింఛన్ రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పెంచాం. చరిత్రలో తొలిసారిగా మధ్యతరగతి కుటుంబాలకు బీమా కల్పిస్తున్నాం. స్వర్ణాంధ్ర 2047 పేరుతో ఒక స్పష్టమైన విధానం తీసుకొచ్చాం. ప్రజల తలసరి ఆదాయం పెంచేందుకు కృషి చేస్తున్నాం" అని చంద్రబాబు అన్నారు.

## నోటికొచ్చింది మాట్లాడి..

# పోస్టులు పెడితే తోడ్కలు తీస్తా..!!



(మొదటిపేజి తరువాయి) "పెయిడ్ ఆర్టిస్టులను తీసుకొచ్చి పార్టీ ఆఫీసులో పెడుతున్నారు. వాళ్లు రికార్డు చేసి సోషల్ మీడియాలో పెడితే పోలీసులు కేసు పెట్టారు. వారు సామాజిక మాధ్యమాల్లో పెట్టిన భాషను ఒకసారి చూడండి. అసలు జర్నలిస్టు అంటే ఎవరు?అని ఈ సందర్భంగా నేను అడగాలనుకుంటున్నా. ఎవరు పడితే వాళ్లు ఒక ట్యూబ్ (ఛానెల్) పట్టుకొని ఇష్టారాజ్యంగా మాట్లాడితే వాళ్లు జర్నలిస్టులు అవుతారా? వాళ్లు వాడే భాష చూస్తే రక్తం మరిగిపోతోంది. ప్రజా జీవితంలో ఉన్నాం కాబట్టి ఓపిక పడుతున్నాం. కుటుంబసభ్యులను అంతేసి మాటలు అంటుంటే.. అసలు మీరు మనుషులేనా? మీకు భార్యాబిడ్డలు, తల్లిదండ్రులు లేరా? మీ అమ్మనో.. చెల్లినో.. భార్యనో.. ఈ రకంగా మాట్లాడితే నువ్వు వింటావా?" "నా భార్యను, బిడ్డను తిడితే నాకు నొప్పి అవుతుంది. ఒక ఆడపిల్లను అవమానిస్తుంటే మీకు నొప్పి రాదా? ఏ సంస్కృతిలో ఉన్నామని నేను అడుతున్నా. ముఖ్యమంత్రిగా చెబుతున్నా.. ఒక్కొక్కరి తోడ్కలు తీస్తా. ప్రజా జీవితంలో ఉన్న మా గురించి మాట్లాడండి.. విమర్శించండి. అంతేకానీ ఇంట్లో ఉన్న ఆడవాళ్లపై మాట్లాడే సంస్కృతి ఎక్కడి నుంచి వచ్చింది. నోటికొచ్చింది మాట్లాడి.. వాటిని సోషల్ మీడియాలో పోస్టు చేయించడం ఏ పైశాచిక ఆనందం. వాళు తిట్టిన తిట్ల చోట నా పేరు తీసేసి మీ పేరు రాసుకొని వినండి. అవి విన్నాక అన్నం తినబుద్ధి అవుతుందేమో చూడండి" అని సీఎం అసహనం వ్యక్తం చేశారు.

---

### అది వ్యతిరేకించడం కాదు..!

## పవన్‌కు ఎవరైనా చెప్పండి ప్లీజ్..!

**జనసేనానికి ప్రకాశ్ రాజ్ కౌంటర్**

**జనసేన ఆవిర్భావ సభలో పవన్ కళ్యాణ్ హిందీ భాషపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. తమిళనాడులో హిందీ వ్యతిరేకతను ఆయన ప్రస్తావించగా, తమిళ సినిమాలను హిందీలో డబ్ చేయకూడదని, అన్ని భాషలకు ప్రాధాన్యత ఉండాలని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలకు డీఎంకే నేతలు, ప్రకాష్ రాజ్ వంటి వారు కౌంటర్ ఇచ్చారు.**

జనసేన 12వ ఆవిర్భావ సభలో పవన్ కళ్యాణ్ హిందీ భాషపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. దేశంలోని అన్ని భాషలు అవసరం అని, హిందీని



వద్దంటున్న తమిళనాడు వాళ్లు వాళ్ల సినిమాలను హిందీలో డబ్ కూడా చేయొద్దని పవన్ అన్నారు. అయితే హిందీపై తమిళనాడులో ఎప్పటి నుంచో వ్యతిరేకత ఉన్న మాట వాస్త వమే. హిందీని తమపై బలవంతంగా రుద్దొరంటూ తమిళనాడు సీఎం స్టాలిన్ అంటు న్నారు. తాము తమిళానికి ప్రాధాన్యం ఇస్తామంటున్నారు.. ఈ క్రమంలో ఈ అంశంపై పవన్ కళ్యాణ్ ప్రస్తావించారు. ప్రస్తుతం కొందరు భాష, సంస్కృతినీ తిడుతున్నారని.. హిందీని రుద్దుతున్నారంటా హడావుడి చేస్తున్నారని పరోక్షంగా తమిళనాడు అంశాన్ని ప్రస్తావించారు. 'అన్నీ దేశ భాషలే కదా! తమిళనాడులో హిందీ వద్దని అంటున్నారు. అలాగైతే తమిళ సినిమాలను హిందీలోకి డబ్బింగ్ చేయకండి.. హిందీవాళ్ల డబ్బులు కావాలి.. కానీ హిందీ భాష వద్దంటే ఎలా?, బిహార్ వాళ్లు వచ్చిన ఇక్కడ పనిచేయాలి, కానీ హిందీ వద్దు. భాషలను ద్వేషించాల్సిన అవసరం లేదు. దేశానికి తమిళం సహా బహుళ భాషలు కావాలి.. బహుభాషలే దేశానికి మంచిది' అన్నారు పవన్ కళ్యాణ్. ఆయన వ్యాఖ్యలపై అటు డీఎంకే నేతలు కూడా స్పందించారు. అలాగే సినీ నటుడు ప్రకాశ్ రాజ్ సైతం పవన్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు.'మీ హిందీ భాషను మా మీద రుద్దకండి', అని చెప్పడం ఇంకో భాషను ద్వేషించడం కాదు, 'స్వాభిమానంతో మా మాతృభాషను, మా తల్లిని కాపాడుకోవడం', అని పవన్ కళ్యాణ్ గారికి 'ఎవరైనా చెప్పండి ప్లీజ్' అంటూ ప్రకాష్ రాజ్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. గతంలో కూడా పవన్ కళ్యాణ్ పలు అంశాలపై స్పందించిన సమయంలో ప్రకాశ్ కూడా ఆయనకు కౌంటర్‌గా స్పందించారు.

### ప్రభ బండ్ల జాతర కోసం రాత్రంతా జాగరణ చేసిన 600 మంది పోలీసులు

హోలీ పర్వదినాన వరంగల్ జిల్లాలో నిర్వహించే కొమ్మాల జాతర ఫుల్ ఫేమస్.. కానీ ఆ జాతరలో రాజకీయ ప్రభ బండ్ల ఆధిపత్య ప్రదర్శన హై టెన్షన్ వాతావరణాన్ని క్రియేట్ చేసింది.



రెండు దశాబ్దాల తర్వాత మూడు ప్రధాన రాజకీయ పార్టీల ప్రభబండ్లు ఎవరికి వారు ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. అధికార పార్టీలో మూడు నేతలు గ్రూప్ వార్ తో సై అంటే సై అని ప్రభలతో పోటీపడ్డారు. బీఆర్ఎస్, బీజేపీ కూడా తగ్గేదే లే అన్నట్లు ప్రభలను ప్రదర్శించారు. జాతర ప్రశాంతంగా నిర్వహించడం కోసం 600 మంది పోలీసులకు జాగరణ చేయాల్సి వచ్చింది.. హోలీ పౌర్ణమి రోజు వరంగల్ జిల్లా గీసుకొండ మండలం కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మహా వైభవంగా జాతర జరుగుతుంది. ఈసారి కూడా ఆనవాయితీ ప్రకారం వైభవంగా జాతర నిర్వహించారు.. జాతరకు వేలాదిమంది ప్రజలు తరలి వచ్చారు. లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని పులకరించి పోయారు. అయితే జాతర సందర్భంగా రాజకీయ పార్టీల ప్రభ బండ్ల ప్రదర్శన టెన్షన్ వాతావరణాన్ని క్రియేట్ చేసింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన మూడు వర్గాలు ఉద్రిక్తతకు కారకులయ్యారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి %జం% మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళి, ఆలయ చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి ఈ ముగ్గురు నేతల వర్గాలు పోటాపోటీగా ఆధిపత్య ప్రదర్శనకు దిగారు. బారీ ప్రభలతో జాతరకు ఫుల్ జోష్ తీసుకువచ్చారు. ఇందులో కొండా %జం% రేవూరి రెండు వర్గాలు పోటీ పడడంతో డీ అంటే డీ అన్నట్లుగా అక్కడ పరిస్థితి మారింది.. పోలీసులు రంగంలోకి దిగి అల్లర్లు జరగకుండా అదుపు చేశారు.

## హైదరాబాద్‌లో దారుణం..

**హ్యాపీ హెూలీ అంటూ యాసిడ్‌తో దాడి..**



**హోలీ పండగ రోజున హైదరాబాద్ నగరంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. సైదాబాద్ భూలక్ష్మీ మాతా ఆలయం అకౌంటెంట్‌పై యాసిడ్ దాడి జరిగింది. గుర్తు తెలియని వ్యక్తి ఆలయంలోపలికి వచ్చి 'హ్యాపీ హోలీ' అంటూ అకౌంటెంట్ తలపై యాసిడ్ దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో అకౌంటెంట్ నర్సింగ్ రావుకు తీవ్ర గాయాలయ్యాయి.**

హోలీ పండగ రోజున హైదరాబాద్ నగరంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. సైదాబాద్ భూలక్ష్మీ మాతా ఆలయం అకౌంటెంట్‌పై యాసిడ్ దాడి జరిగింది. గుర్తు తెలియని వ్యక్తి ఆలయంలోపలికి వచ్చి 'హ్యాపీ హోలీ' అంటూ అకౌంటెంట్ తలపై యాసిడ్ దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో అకౌంటెంట్ నర్సింగ్ రావుకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే నర్సింగరావును ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి.. ఆయనకు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సాయంత్రం సమయంలో ఆలయం లోపలికి వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి హ్యాపీ హోలీ అంటూ అకౌంటెంట్ నర్సింగ్ రావుపై యాసిడ్ పోశాడు. దాడి అనంతరం నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు. ఈ దారుణ ఘటనకు సంబందించిన దృశ్యాలు సీసీ టీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి.. ఈ ఘటనతో ఆలయ పరిసర ప్రాంతాల్లో భయాందోళన నెలకొంది.. తీవ్ర గాయాలతో అకౌంటెంట్ విలవిలాడిపోయారు.. కాగా.. సైదాబాద్ ఆలయంలో యాసిడ్ దాడి ఘటనకు సంబంధించి పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితుడిని పట్టుకునే పనిలో ఉన్నారు. నిందితుడి కోసం నాలుగు బృందాలతో గాలిస్తున్నారు. నిందితుడు క్యాప్, మాస్క్ ధరించి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఎవరికీ అనుమానం రాకుండా ఉండటానికి అన్ని జాగ్రత్తలు తీసుకోవడం చూస్తే.. ఇది ముందుగా ప్లాన్ చేసిన దాడిగా అనిపిస్తోందని పోలీసులు పేర్కొంటున్నారు. ఇక.. యాసిడ్ ఘటనను ఆలయ ఛైర్మన్ శ్రీధర్ ఖండించారు. అన్నదానానికి సంబంధించిన వివరాలు అడుగుతూ అకౌంటెంట్ నర్సింగ్‌రావుపై సడెన్‌గా దాడి చేసినట్లు తెలిపారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## మిత్రుడి మరణం..

**ఈ ఏనుగు పడిన బాధ చూస్తే మీరు సైతం కన్నీళ్లు పెడతారు**

పాతికేళ్ల పాటు తనతో కలిసి ఉన్న స్నేహితుడి మరణంతో ఆ ఏనుగు కంటతడిపెడుతూ మూగగా రోదించింది. చనిపోయిన ఏనుగును లేపేందుకు విశ్వప్రయత్నం చేసింది. మీదపడి కన్నీరు పెడుతూ దాని దగ్గరికి ఎవరినీ రానివ్వలేదు. ఇది చూసి సర్కస్ సిబ్బంది కూడా కన్నీటిపర్యంతమయ్యారు. రష్యాలోని ఓ సర్కస్ కంపెనీలో చోటుచేసుకున్న ఈ ఘటనను సిబ్బంది రికార్డు చేసి వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇప్పుడు ఈ వీడియో నెటిజన్లను సైతం కంటతడి పెట్టిస్తోంది. ఏనుగు కంటతడి చూసి నెటిజన్లు కూడా విషాదం వ్యక్తం చేస్తున్నారు. మనుషుల్లానే మూగ జంతువుల్లోనూ అనుబంధాలు, అప్యాయతలు ఉంటాయని ఈ ఘటన చాటిచెబుతోందని కామెంట్లు పెడుతున్నారు. రష్యాలోని ఓ సర్కస్ కంపెనీలో రెండు ఏనుగులు రకరకాల ఫీట్లు చేస్తూ జనాలను ఆకట్టుకునేవి. సర్కస్ సిబ్బంది వాటికి జెన్నీ, మాగ్డా అని పిలుచుకునేవారు. పాతిక సంవత్సరాలకు పైగా జెన్నీ, మాగ్డా అదే సర్కస్ లో కలిసి ఉన్నాయి. ఇటీవల అనారోగ్యంతో జెన్నీ మరణించింది. కాసేపటికి జెన్నీ దగ్గరికి వచ్చిన మాగ్డా.. తన తొండంతో జెన్నీని లేపేందుకు ప్రయత్నించింది. జెన్నీ కదలకపోవడంతో మీదపడి కన్నీరు పెట్టుకుంది. చాలాసేపటి వరకు జెన్నీ దగ్గరకు ఎవరినీ రానివ్వలేదు. జెన్నీ మృతకళేబరం చుట్టూ తిరుగుతూ, కన్నీరు కారుస్తూ తనను పైకి లేపేందుకు మాగ్డా చేసిన ప్రయత్నాలు చూసి సర్కస్ సిబ్బంది కన్నీటిపర్యంతమయ్యారు.

---

## ప్రధాని మోదీని కలవడంలో...

# రాజకీయం ఏముంది?

**హైదరాబాద్‌ను సర్వనాశనం చేశారు..** కమీషన్లు తీసుకొని హైదరాబాద్ నగరాన్ని సర్వనాశనం చేశారని సీఎం విమర్శించారు. చెరువులు, కుంటలు మాయం చేశారన్నారు. అపార్ట్‌మెంట్‌లకు తగినట్లు డ్రైనేజీ వ్యవస్థ లేకుండా పోయిందన్నారు. చెరువులు, కుంటలను పునరుద్ధరించాలని ప్రయత్నిస్తుంటే అనవసరంగా గగ్గోలు పెడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. లెక్క లేకుండా అనుమతులిచ్చి నగరంలో గందరగోళం సృష్టించారని గత భారాస ప్రభుత్వ పనితీరుపై మండిపడ్డారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేశాం. ప్రపంచ దేశాలతో పోటీపడేలా నగరాన్ని నిర్మించాలని చూస్తే అడ్డం పడుతున్నారు. పరిశ్రమలు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తామంటే అడ్డుపడుతున్నారు. మాజీ సీఎం కేసీఆర్ సలహాలు, సూచనలిస్తే పాటించేందుకు సిద్ధంగా ఉన్నాం. అనుభవం ఉన్న వ్యక్తిగా ఆయన చెప్పినవి పాటిస్తాం.

**అప్పులు పెట్టింది కాకుండా తిరిగి మాపైనే విమర్శలా..** అప్పులు పెండింగ్‌లో పెట్టి పారిపోతే మేము కట్టుకుంటున్నాం. కేసీఆర్ పాలనలో తప్పులు.. అప్పులే చేశారు. ఈ 15 నెలల కాలమంతా కేసీఆర్ చేసిన అప్పులు, తప్పులు సరిచేయడానికే సరిపోయింది. వాళ్లు పెట్టిన అప్పులకు వడ్డీలు కట్టడమే భారంగా ఉంది. అప్పులు పెట్టింది కాకుండా తిరిగి మాపైనే విమర్శలు చేస్తున్నారు. డిస్కంలు, సింగరేణి, కాంట్రాక్టర్లకు బిల్లులు పెండింగ్ పెట్టి వెళ్లిపోయారు. రూ.8 లక్షల కోట్ల అప్పులు మాపై వేశారు. రూ.1.52 లక్షల కోట్లు అప్పు చేశామని మాపై బురద జల్లుతున్నారు. ప్రస్తుతం తెలంగాణ అప్పు రూ.7,38,707 కోట్లు. అబద్ధాల పునాదుల మీద ప్రభుత్వాన్ని నడపాలని అనుకోవడం లేదు. ప్రజలే మా బాసులు.. నన్ను సీఎం కుర్చీలో కూర్చోబెట్టిన ప్రజలకు నేను జవాబుదారిగా ఉండాల్సిన బాధ్యత నాపై ఉంది" అని సీఎం వివరించారు.


---

# భానుడు భగభగలు

**బాబోయ్ ఎండలు.. తెలుగు రాష్ట్రాలకు బిగ్ అలర్ట్..**

**తెలుగు రాష్ట్రాల్లో రోజురోజుకూ ఎండలు మండిపోతున్నాయి. భానుడు భగభగలతో పలు జిల్లాల్లో ఉష్ణోగ్రలు 41 డిగ్రీలు దాటుతున్నాయి. శనివారం, ఆదివారం అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ మేరకు హైదరాబాద్, అమరావతి వాతావరణ కేంద్రాలు కీలక ప్రకటనలు విడుదల చేశాయి.**

తెలుగు రాష్ట్రాల్లో రోజురోజుకూ ఎండలు మండిపోతున్నాయి. భానుడు భగభగలతో పలు జిల్లాల్లో ఉష్ణోగ్రలు 41 డిగ్రీలు దాటుతున్నాయి. ఇవాళ, రేపు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ మేరకు హైదరాబాద్,



అమరావతి వాతావరణ కేంద్రాలు కీలక ప్రకటన విడుదల చేశాయి. ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని.. బయటకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం.. దిగువ ట్రోపోఆవరణములో ఆంధ్రప్రదేశ్ – యానాంలో ఆగ్నేయ, నైరుతి దిశగా దిశగా గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఈ కింది విధంగా ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో రోజురోజుకూ ఎండలు మండిపోతున్నాయి. భానుడు భగభగలతో పలు జిల్లాల్లో ఉష్ణోగ్రలు 41 డిగ్రీలు దాటుతున్నాయి. ఇవాళ, రేపు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ మేరకు హైదరాబాద్, అమరావతి వాతావరణ కేంద్రాలు కీలక ప్రకటన విడుదల చేశాయి. ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని.. బయటకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం.. దిగువ ట్రోపోఆవరణములో ఆంధ్రప్రదేశ్ – యానాంలో ఆగ్నేయ, నైరుతి దిశగా దిశగా గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఈ కింది విధంగా ఉన్నాయి. ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ – యానాం:– శనివారం, ఆదివారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. వేడి, తేమతో కూడిన అసౌకర్యమైన వాతావరణము ఏర్పడే ఉంది. సోమవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు క్రమముగా 2 నుండి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది.

**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ – యానాం:–** శనివారం, ఆదివారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. వేడి, తేమతో కూడిన అసౌకర్యమైన వాతావరణము ఏర్పడే ఉంది. సోమవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు క్రమముగా 2 నుండి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది. దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ :– శనివారం, ఆదివారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. వేడి, తేమతో కూడిన అసౌకర్యమైన వాతావరణము ఏర్పడే ఉంది. సోమవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు క్రమముగా 2 నుండి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది.


**దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ :–** శనివారం, ఆదివారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. వేడి, తేమతో కూడిన అసౌకర్యమైన వాతావరణము ఏర్పడే ఉంది. సోమవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు క్రమముగా 2 నుండి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది. రాయలసీమ:– శనివారం, ఆదివారం, సోమవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు క్రమముగా 2 నుండి 4 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది.

**రాయలసీమ:–** శనివారం, ఆదివారం, సోమవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు క్రమముగా 2 నుండి 4 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. తెలంగాణలో కూడా భారీగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకారం.. శనివారం 8 జిల్లాల్లో 41 నుంచి 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డ్ అయ్యే చాన్స్ ఉంది.. ఈ మేరకు ఆదిలాబాద్, జగిత్యాల, కొమురం భీం, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఇక.. నిన్న కూడా ఆదిలాబాద్, నిజామాబాద్, భద్రాచలం, మహబూబ్‌నగర్, మెదక్, రామగుండంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయని వెల్లడించింది. రెండు, మూడు రోజుల వరకు రెండు నుంచి నాలుగు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తెలంగాణలో కూడా భారీగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకారం.. శనివారం 8 జిల్లాల్లో 41 నుంచి 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డ్ అయ్యే చాన్స్ ఉంది.. ఈ మేరకు ఆదిలాబాద్, జగిత్యాల, కొమురం భీం, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఇక.. నిన్న కూడా ఆదిలాబాద్, నిజామాబాద్, భద్రాచలం, మహబూబ్‌నగర్, మెదక్, రామగుండంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయని వెల్లడించింది. రెండు, మూడు రోజుల వరకు రెండు నుంచి నాలుగు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

## భద్రాచలంలో వైభవంగా తలంబ్రాల వేడుక..

**రామయ్య పెళ్లి పనుల్లో పరవశించిన భక్తులు..**

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే రామయ్య పెండ్లి పనులు ప్రారంభమయ్యాయి. ఏప్రిల్ 6న శ్రీరామ నవమి సందర్భంగా



ఆగమశాస్త్రం ప్రకారం జగత్క ల్యాణం నిర్వహించనున్నా రు. భద్రాద్రి లోని మిథిలా స్టేడి యంలో నిర్వహించే శ్రీ సీతారా ముల కళ్యాణానికి సంబంధించిన పనులను ఫాల్గుణ పౌర్ణమి సంద ర్భంగా శుక్రవారం వైభవంగా ప్రారంభించారు. ఉత్తరద్వారం వద్ద స్థానాచార్యులు స్థలసాయి, ప్రధానార్చకులు విజయ రాఘవన్ నేతృత్వంలో రోలు రోకలికి దేవతలను ఆవాహన చేసి, పసుపు కొట్టి తలంబ్రాలు కలిపే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు తాము ఎంతో భక్తితో గోటితో ఒలిచిన బియ్యాన్ని శిరస్సు పై ధరించి, గిరిప్రదక్షిణ గావించి తలంబ్రాలలో కలిపారు. చాలా మంది భక్తులు హోలీ పూర్ణిమ నాడు రామయ్యను పెండ్లి కుమారునిగా చేస్తారాని భావిస్తారు స్వామివారి తలంబ్రాల తయారీ కోసం తానీషా కాలం నుంచి వస్తున్న సంప్రదాయం ప్రకారం గులాల్ కలిపారు. కుంకుమ, పసుపు, సెంటు, రోజ్ వాటర్, నూనె, నెయ్యి కలిపి పరిమళాలను జోడిస్తారు. బేడా మండపం వద్ద స్వామివారికి అభిషేక మహోత్సవం నిర్వహించారు. స్వామివారికి డోలోత్సవం చేశారు. పలువురు భక్తులు గోటి తలంబ్రాలను అందించారు. ఏర్పాట్లను ఈఓ రమాదేవి పర్యవేక్షించారు.

### స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించిన
# కరస్పాండెంట్ యువరాజు

**ఓబులవారిపల్లి మార్చి 15 సూర్య న్యూస్:** శ్రీ రిషి ఈఎం యు పి స్కూల్ ఓబులవారిపల్లె నందు ర్యాలీని నిర్వహించడం జరిగినది కరస్పాండెంట్ యువరాజ మాట్లాడుతూ




విద్యార్థుల చేత స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర స్లొగన్స్ ని తయారుచేసి ఓబులవారిపల్లె వీధుల లో ర్యాలీని నిర్వహించడం జరిగినది స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర శుభ్రంగా ఉండాలని ఆరోగ్యంగా బ్రతుకు ,మన ఊరు మన బాధ్యత పరిశుభ్రతే మన లక్ష్యం చెత్తను తగ్గించు ప్రకృతిని రక్షించు మనం మారితే సమాజం మారుతుంది క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర మన శుభ్రత మన బాధ్యత నేటి పరిశుభ్రత రేపటి ఆరోగ్యంగా మారుద్దాం దేశానికి ఆదర్శం అవుదాం పరిశుభ్రతే మన సాంస్కృతి అనే స్లొగన్స్ తో ర్యాలీని నిర్వహించడం జరిగినది తరువాత స్కూలు యందు హెచ్ఎం దామోదరవల్లి ప్రతి మూడవ శనివారముస్వచ్ఛంధ్రా స్వర్ణాంధ్ర క్విజ్ కాంపిటేషన్ నిర్వహించడం జరిగినది పాఠశాల ఆవరణలో ఉండేటటువంటి చెత్త మొక్కలను పీకించి శుభ్రతను పాటించాలని విద్యార్థులకు సూచించింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది.

### ఎమ్మెల్యే కాలవను సన్మానిస్తున్న వాల్మీకి
# సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు

**ఎస్టి పునరుద్ధరణ పై గళం వినిపించిన ఎమ్మెల్యే కు సన్మానం**

**రాయదుర్గం మార్చి 15 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల్లో వాల్మీకుల ఎస్టీ జాబితా పునరుద్ధరణ అంశంపై తన గళం వినిపించిన రాయదుర్గం శాసనసభ్యులు,



ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ను రాయదుర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఆధ్వర్యంలో అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప, ఉపాధ్యక్షులు మలకన్నల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభి నందనలు తెలిపారు. శనివారం రాయదుర్గం పట్టణం లోని ఎమ్మెల్యే స్వగృహంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు సభ్యులతోపాటు పట్టణములోని లక్ష్మీ బజార్ కు చెందిన లక్ష్మీనారాయణ హమాలి యూనియన్ సభ్యులతో కలిసి ఎమ్మెల్యేకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ సమావేశాల్లో మరికొందరు ఎమ్మెల్యేలు పార్థసారథి, పల్లె సింధూర రెడ్డి, గుమ్మనూరు జయరాములు, పార్లమెంటు సమావేశాల్లో మాట్లాడిన ఎంపీలు డీకే అరుణ తదితరులు వాల్మీకి ఎస్టీ పునరుద్ధరణ జాబితా పునరుద్ధరించాలని సమావేశాల సందర్భంగా తమ వాణిని వినిపించినందుకు రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి తరఫున వారికి శుభాభినందనలు తెలియజేశారు. రాబోవు అసెంబ్లీ, పార్లమెంటు సమావేశాల్లో అక్కడ ఎంపీలు, ఇక్కడ ఎమ్మెల్యేలు కూటమి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి వాల్మీకులు ఎస్టీ పునరుద్ధరణ జాబితాపై తమ గళం మరింత వాడిగా వినిపించి కేంద్ర ప్రభుత్వం ఆమోదించేలా ప్రయత్నాలు సాగించి ఆమోదముద్ర వేయించి వాల్మీకి సామాజిక వర్గం 60 ఏళ్ల కల సహకారంకు చేసేందుకు చేయూతనివ్వాలని వాల్మీకి సంక్షేమ సేవా సమితి సభ్యులు విన్నవించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి న్యాయ సలహాదారులు న్యాయవాది రవిచంద్ర, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, సభ్యులు సిద్ధలింగప్ప, ఆర్మీ విశ్రాంతి ఉద్యోగి వాల్మీకి జోగప్ప, హేమంత్, గంగాధర, గుండ మేస్త్రి మారెప్ప, లక్ష్మీనారాయణ హమాలి యూనియన్ సభ్యులు అంజి, గంగాధర, అంజినప్ప, తిప్పేస్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### ప్లాస్టిక్ రహిత గ్రామంగా...
# సోమందేపల్లిలో స్వచ్ఛ ఆంధ్ర

**గ్రామ సర్పంచ్ గంగాదేవి నరసింహమూర్తి**

**హిందూపురం పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్**

**సోమందేపల్లి మార్చి 15 సూర్య న్యూస్** సోమందేపల్లి మేజర్ పంచాయితీని ఆదర్శ పంచాయితిగ నిలబెట్టి,ప్లాస్టిక్ రహిత గ్రామంగా చేయడమే తమ లక్ష్యమని,శనివారం






సోమందేపల్లి లో సర్పంచ్ గంగాదేవి నరసింహమూర్తి,హిందుపురం పార్లమెంటు తెదేపా కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో,పంచాయితీ కార్యదర్శి రామాంజినేయులు, సమక్షం లో గ్రామ సభ జరిగింది.అనంతరం సోమందేపల్లి లోని కరెంటు బిల్లులు కట్టించుకునే ఆఫీసు ఎదురుగ ఉన్న చెత్త,చెదారం,ముళ్ళ పొదలను జేసిబీతో తొలగించారు.కుప్పలుగ ఉన్న చెత్తను పారిశుధ్య కార్మికులు శుభ్రం చేసారు.ఈ సందర్భంగా సర్పంచ్ గంగాదేవి నరసింహమూర్తి, నీరుగంటి చంద్రశేఖర్,మాట్లాడుతు కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధి బాటవైపు నడుస్తోందని,పెనుకొండ నియోజకవర్గంలో మంత్రి సవితమ్మ చొరవతో ప్రతి చోట అభివృద్ధి జరుగుతోందన్నారు.ఇందులో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ రహిత గ్రామం అనే నినాదంతో ఈ కార్యక్రమం మొదలు పెట్టామన్నారు.ఈ కార్యక్రమంలో మాజి ఎంపిటిసిలు కిష్టప్ప,ప్రభాకర్,పంచాయితీ గుమాస్తా జయరాం,డీలర్లు బాలు,మురళి,సచివాలయ సిబ్బంది,పారిశుధ్య కార్మికులు పాల్గోన్నారు.

## విద్యార్థుల కుటుంబాలను పరామర్శించిన ఎంపీ

**తాళ్ళపూడి మార్చి 15 సూర్య న్యూస్ :** మండలంలోని తాడిపూడి గ్రామంలో ఇటీవల గోదావరి నదిలో ప్రమాదవశాత్తు మునిగి ప్రాణాలు కోల్పోయిన ఐదుగురు విద్యార్థుల



కుటుంబాలను రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు శనివారం పరామర్శించారు ఈ సందర్భంగా వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా సమగ్ర చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో యంపి తో పాటు కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు , బిజెపి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు అండ్ ఎమ్మెల్సీ సోము వీర్రాజు, టిడిపి సీనియర్ నాయకులు కంటమణి రామకృష్ణారావు కూటమి నాయకులు కార్యకర్తలు మరియు తాడిపూడి గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

# నీలిమ ప్రియదర్శిని ఇఎన్‌టి, జనరల్ హాస్పిటల్ ప్రారంభం

**నాయుడుపేట మార్చి 15 సూర్య న్యూస్ :** పట్టణంలోని మున్సిపల్ ఆఫీసు ఎదురుగా ట్రినిటీ హాస్పిటల్ చైర్మన్



ఆదవరం నాగురయ్య ఆధ్వర్యంలో డాక్టర్ నీలిమ ప్రియదర్శిని, డాక్టర్ అనుదీప్ లు నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్. వి.నీలిమ ప్రియదర్శిని,ఈ ఎన్ టి జనరల్ హాస్పిటల్ ను శనివారం కడప రిమ్స్ సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డాక్టర్. ఎం.పెంచలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.మహానగరాలకు దీటుగా నాయుడుపేట పట్టణంలో యువ డాక్టర్లు ఇఎన్టి జనరల్ హాస్పిటల్ ను ప్రారంభించడం సంతోషదాయకం అన్నారు. హాస్పిటల్ కి



వచ్చే రోగులకు మెరుగైన వైద్యం సేవలు అందించి, వారి మన్ననలు అందుకోవాలని సూచించారు.వీలైనంతవరకు తక్కువ ఫీజులతో నాణ్యమైన వైద్యం అందించాలని,పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు చేయాలని సూచించారు.డాక్టర్ వి.నీలిమ ప్రియదర్శిని,డాక్టర్ ఏ అనుదీప్ లు మాట్లాడుతూ కడప రిమ్స్ సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డాక్టర్ ఎం పెంచలయ్య సూచనలు సలహాలతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని అన్నారు.అలాగే తాము ఏర్పాటు చేసిన



నూతన హాస్పిటల్ ను ప్రారంభించిన డాక్టర్ ఎం.పెంచలయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ హాస్పిటల్ చైర్మన్ ఆదవరం నాగురయ్య,నాయుడుపేట రోటరీ క్లబ్ సభ్యులు చంద్రశేఖర్, నాగలాపురం రామ్మోహన్, సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళీ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కారల్ మార్క్స్ 142 వ వర్ధంతి సభ

**చింతలపూడి మార్చి 15 సూర్య న్యూస్:** కమ్యూనిజం సిద్ధాంత వేత్త కారల్ మార్క్స్ 142, వ వర్ధంతి సభను చింతలపూడి ప్రజాసంఘాల కార్యాలయం వద్ద నిర్వహించారు.




ముందుగా కారల్ మార్క్స్ చిత్రపటానికి సిపిఎం మండల కన్వీనర్ పి. పాండురంగారావు నాయకులు రామిశెట్టి సత్య నారాయణ పూలమాల వేసారు. ఈ సందర్బంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్. సూర్యకుమార్ మాట్లాడుతూ దోపిడీ రహిత సిద్ధాంతంను ప్రపంచానికి అందించిన మహనీయుడు మార్క్స్ అని అన్నారు. మార్క్సిజాన్ని కూలంకషంగా అధ్యయనం చేసిన లెనిన్ సోవియట్ రష్యా లో సృజనాత్మకంగా అన్వయించడం వలనే సోషలిజం వచ్చి డెబ్బది ఏండ్లు కొనసాగిందని వివరించారు. సిపిఎం మండల కన్వీనర్ పి. పాండురంగారావు మాట్లాడుతూ అసమానతలు లేని సమాజం కొరకు కారల్ మార్క్స్ సిద్ధాంతాలు ప్రాచుర్యం పొందాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్. అశోక్, పి. సర్వేశ్వరరావు, ఆర్. ధర్మారావు, వాసు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్**

**చింతలపూడి మార్చి 15 సూర్య న్యూస్** పట్టణంలో ప్లాస్టిక్ ను నిషేధిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అంటూ చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్ పిలుపునిచ్చారు.




శనివారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఫైర్ స్టేషన్ వద్ద పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో పాల్గొని అనంతరం మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ఆయన సూచించారు. ప్లాస్టిక్ వస్తువులు భూమిలో విలీనం కావడానికి 1000 సంవత్సరాలు కాలం పడుతుందని దానివల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని ప్రజలు ప్రమాదాన్ని గుర్తించాలన్నారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యం పెంపొందుతుందని రోషన్ కుమార్ హితవు పలికారు.ప్రతి నెల మూడో శనివారం అన్ని గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా తమ పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు బాధ్యతతో కార్యాలయ ప్రాంగణాలను శుభ్రపరుచుకోవాలని రోషన్ కుమార్ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన తాహసిల్దార్ పురుషోత్తముడు


**సి బెళగల్ మార్చి 15 సూర్య న్యూస్** మండలంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలను సి.బెళగల్లో ఆదర్శ పాఠశాల,గురుకుల పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాలను , కొత్తకోట



గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాన్ని మండల ఎమ్మార్వో పురుషోత్తముడు ఆకస్మిక తనిఖీ చేశారు. సోమవారం 17వ తారీకు నుండి రాష్ట్రంలో పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు పరీక్ష కేంద్రంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ వంశీ మోహన్ రావును పరీక్ష కేంద్రం యొక్క ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్క విద్యార్థికి నీటి సౌకర్యాన్ని తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు.ఇదే సమయంలో పాఠశాల ప్రిన్సిపాల్ వంశి మోహన్ రావు మాట్లాడుతూ పాఠశాలలో నేడు పదో తరగతి విద్యార్థులకు సరస్వతి పూజను నిర్వహించామని, విద్యార్థులు మీ ఉపాధ్యాయులు చెప్పిన ముఖ్యమైన ప్రశ్నలను స్పష్టంగా చదువుకొని పరీక్షలలో ఉత్తీర్ణులు కావాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ పురుషోత్తముడు, పాఠశాల ప్రిన్సిపాల్ వంశీ మోహన్ రావు , సిబెళగల్ ఎస్సై తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### చింతలపూడి పట్టణంలో
# రోడ్లు గుంతల మయం

**చింతలపూడి మార్చి 15 సూర్య న్యూస్ :** సంక్రాంతి కల్లా గుంతలు లేని రోడ్లు చేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం కేవలం 50% వరకే గుంతలు పూడ్చారని మిగతావి అలాగే



ఉన్నాయని వాటిని వెంటనే గుంతలు పుడ్చాలని సిపిఐ చింతలపూడి పట్టణ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చింతలపూడి పట్టణంలోని గురుపట్ల గూడెం రోడ్డు లో ఎక్కడ గుంతలు అక్కడే ఉన్నాయని అదేవిధంగా బైపాస్ లో అక్కడక్కడ చింతలపూడి నుంచి సుప్రీం పేట, చింతలపూడి నుంచి పాత చింతలపూడి, చింతలపూడి నుంచి నాగిరెడ్డిగూడెం,ఈ రోడ్లలో ఎక్కడ గుంతలు అక్కడే ఉన్నాయని వీటిని వెంటనే పూడ్చాలని ఆర్ అండ్ బి ఏ ఈ, కి పంచాయతీరాజ్ అధికారులకు సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వినత పత్రం ఇచ్చిన వారిలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి తోర్లపాటి బాబు, పట్టణ కమిటీ సభ్యులు ఎస్కే కాలేశా తాడిగడప మాణిక్యాలరావు, మోర్తా లక్ష్మణరావు, తదితరులు ఉన్నారు.

### పరిసరాల పరిశుభ్రతే
# అసలైన ఆరోగ్యం

**ఏపి మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసి రెడ్డి**

**నంద్యాల టౌన్ మార్చి 15 సూర్య న్యూస్** చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని..అప్పుడే అందరూ ఆరోగ్యంగా ఉంటారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఏపి మార్క్



ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. శనివారం నంద్యాల మండలం ఎన్ కొత్తపల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛంద్రా కార్యక్రమాన్ని తులసి రెడ్డి ప్రారంభించారు గ్రామాలు, పట్టన్ ప్రాంతాల్లో పరిశుభ్రత పై అవగాన కల్పించడం రాష్ట్ర ప్రతి నెల మూడో శనివారం ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. స్వచ్ఛంద్ర స్వచ్ఛ దివస్ సందర్భంగా గ్రామంలో వైద్య, శానిటేషన్, అంగన్ వాడిలతో కలిసి గ్రామంలో ర్యాలి నిర్వహించారు.ఈ సందర్భంగా ఏపి మార్క్ ఫెడ్ డైరెక్టర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తులసి రెడ్డి మాట్లాడుతూ... గత వైసిపి ప్రభుత్వంలో పట్టణాల్లో గ్రామాల్లో పారిశుధ్యం గురించి ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు గ్రామాల్లో పారిశుధ్య లోపంతో ప్రజలు ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో సిఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ మంత్రి నార లోకేష్ స్వచ్ఛంద్రా కార్యక్రమం నిర్వహిస్తున్నారని తులసి రెడ్డి తెలిపారు. పరిశుభ్రత అన్నది అసలైన ఆరోగ్య రహస్యం, మన శరీర ఆరోగ్యం బాగుండాలంటే,, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తులసి రెడ్డి ప్రజలను కోరారు. సిఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం గ్రామాల్లో పారిశుధ్యం, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని ఆయన చెప్పారు. ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీల అభివృద్ధికి నిధులు కేటాయించిందని తులసీ రెడ్డి గుర్తు చేశారు. కూటమి ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలకు స్వర్ణయుగం రాబోతుందని ఏపి మార్క్ ఫెడ్ డైరెక్టర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తులసి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎంతో ప్రత్యేకత ఉన్న ఎన్. కొత్తపల్లె గ్రామ పంచాయితిని రాష్ట్రంలో ఉత్తమ గ్రామ పంచాయితీగా తీర్చిదిద్దుతామని తులసి రెడ్డి స్పష్టం చేశారు.

# పశువులకు కృత్రిమ గర్భధారణతో రైతులకు లాభం

**మహానంది మార్చి 15 సూర్య న్యూస్** పశువులకు కృతిమ గర్భధారణతో రైతులకు లాభమని,మేలు జాతి పశువులను పొందవచ్చు అని కర్నూలు పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్ పేర్కొన్నారు.శనివారం మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని పశు వైద్యశాలలో లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లేగదూడలను సంరక్షించడం ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని,రైతులు దూడలకు సరిపడా పాలు అందజేస్తే దూడల మరణ శాతాన్ని తగ్గించవచ్చునన్నారు. రైతులు కృత్రిమ గర్భధారణ ద్వారా దూడలను ఉత్పత్తి చేశారో వారికి డీఫామింగ్ మందులు, క్యాల్షియం మందులు క్యారియర్లను ఇవ్వడం జరిగిందన్నారు. మేలు జాతి పశువులను పొందాలంటే,కృత్రిమ గర్భధారణ ద్వారా సులభంగా మేలు జాతి పశువులను పొందవచ్చు అన్నారు. ఆడదూడలు ఉత్పత్తి చేసేటటువంటి లింగ నిర్ధారణ వీర్యం అనేది ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిందన్నారు. ఈ వీర్యాన్ని ఎదకొచ్చిన పశువులకు వేయడం వల్ల, కేవలం మేలు




జాతి ఆడ పశువులే పుడతాయన్నారు. ఉమ్మడి జిల్లాలో 13 వేల శాతం డోసులు వేయడం జరిగిందన్నారు. ఇప్పటికే 1200 పైన ఆడదుడలు పుట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర గోకుల్ మిషన్ కింద ఈ కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. 42 దుడలకు నట్టల నివారణ మందులు తాపించి, ఐ విర్ మెట్రిన్ ఇంజక్షన్లు వెయ్యడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్క రైతులు పశువులు ఎదకొచ్చినప్పుడు కచ్చితంగా లింగ నిర్ధారణ వీర్యం ఎద్ర సదులు ఎంచుకుంటే, పుట్టే దూడలు మంచి పాలసారగల ఆడదుడలు పుట్టడం జరుగుతుందన్నారు. అనంతరం గాజులపల్లె పశువైద్యులు డాక్టర్ శివానంద్ ను పశు వైద్య శాఖ అధికారులు, నాయకులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సుబ్బారెడ్డి,పశువేద్యులు శివానంద్, టీడీపీ నేతలు గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, శశికళ కొండారెడ్డి, రవి స్వామి, నాగేశ్వరావు, పశు వైద్య సిబ్బంది, పశుపోషకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం 16 మార్చి, 2025

# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర



**రాయదుర్గం మార్చి 15 సూర్య న్యూస్** కార్యక్రమములో భాగంగా ఈరోజు ఉదయం కూరగాయల మార్కెట్ దగ్గర చైర్ పర్సన్ పోరాళ్ళు శిల్ప, మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొని కార్యక్రమమును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ కు వాడకూడదు అని ప్లాస్టిక్ ను నిషేధించాలని, తడిచెత్త - పొడిచెత్త గురించి అవగాహన కల్పించారు. అనంతరం కమిషనర్ గారు ప్రజాప్రతినిధులు, అధికారులు, కాలనీవాసులతో “స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర” ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, పోలీస్ సిబ్బంది, %ఖూ% కాలేజ్ ప్రిన్సిపాల్, మునిసిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం బళ్లారి రోడ్డు ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుంచి సింగిల్ యూస్ ప్లాస్టిక్ గురించి వ్యాపారస్తులకు, హెూటల్ యజమానులకు అవగాహన కల్పిస్తూ, ప్లాస్టిక్ కవర్లను వాడకూడదని మునిసిపల్ చైర్ పర్సన్ పోరాళ్ళు శిల్ప యజమానులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు పోరాళ్ళు గోవిందరాజులు, బి . జ్యోతి, వార్డు ఇన్చార్జ్లు పోరాళ్ళు శివ, భీమనపల్లి దివాకర్, పోరాళ్ళు ధనార్జున, కో ఆప్షన్ మెంబర్ నజీర్, పోరాళ్ళు శివ, దితరులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### రాష్ట్ర మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి పుట్టినరోజు సందర్భంగా

# వృద్ధులకు అన్నదాన కార్యక్రమం





**పోలవరం మార్చి 15 సూర్య న్యూస్** పోలవరం నియోజకవర్గ టీడీపీ మండల నాయకురాలు, జగదీశ్వరి ట్రస్ట్ చైర్మన్ అయిన కొవ్వా సు జగదీశ్వరి ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా తిరుపతిలోని పద్మావతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగు దేశం పార్టీఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు. విజయ నాయక్, నరేష్, బి.బొజ్జ దొర తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌పై అవగాహన సామాజిక బాధ్యత

ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

**జగ్గయ్యపేట మార్చి15 సూర్య న్యూస్** ప్లాస్టిక్ వాడకం వల్ల వచ్చే అనర్థాల పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు.



శనివారం జగ్గయ్యపేట పట్టణంలో పురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధించి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ప్లాస్టిక్ వాడటం వలన అనేక సమస్యలు వస్తున్నాయని అన్నారు. దీనిపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఆ దిశగా ప్రభుత్వం కూడా అడుగులు వేస్తుందని తెలియజేశారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ రామ్మోహన్, ఎమ్మార్వో మనోహర్, శానిటరీ ఇన్స్పెక్టర్ రాంబాబు, కొఠారు సత్యనారాయణ ప్రసాద్, మైనేనిరాధాకృష్ణ,కన్నెబోయిన రామలక్ష్మి,సంగెపు బుజ్జిబాబు, గొట్టే నాగరాజు, నకిరకంటి వెంకట్, పేరం సైదేశ్వర రావు,మల్లెల కొండయ్య, వేదులపురి సైదా, దువ్వల రామకృష్ణ, కాటగాని నరసింహారావు,మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు సిపిఐ ఆధ్వర్యంలో

# నిరసన కార్యక్రమం

**రాయదుర్గం మార్చి 15 సూర్య న్యూస్** కమ్యూనిస్టుల బలిదానాలతో ఏర్పడిన విశాఖ ఉక్కును కాపాడుకుందాం ప్రైవేటీకరణకు నిలుపుదలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి



నారా చంద్రబాబునాయుడు స్పందిం చాలి సిపిఐ తాలూకా కార్యదర్శి నాగార్జున కమ్యూనిస్టుల బలిదా నాలతో ఏర్పడిన విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ నిలుపుదలకు విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు రాయదుర్గం పట్టణంలో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతోంది 32 మంది బలిదానాలతో స్థాపించిన సంస్థ, కమ్యూనిస్టుల రాజీనామాలు, నాడు ఇందిరాగాంధీ స్పందనతో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయడం జరిగింది నాడు విశాఖ బుక్కు ఉద్యమంలో 57 మంది కమ్యూనిస్టు ఎమ్మెల్యేలు ముకుమ్మడి రాజీనామాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో పెద్ద ఎత్తున పోరాటం చేసి ప్రాణాలర్పించి పోలీసులు లాఠీలతో జైలు జీవితాలు అనుభవించి సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారం మరి ప్రస్తుత పరిస్థితుల్లో మన దేశ ప్రధాని అయినటువంటి మూడోమారు మోడీ అధికారంలో వచ్చిన తర్వాత ప్రైవేటీకరణకు పూనుకోవడం చాలా బాధాకరం, ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షమంది ఉద్యోగ ఉపాధి, రెండు లక్షల కోట్ల ఆస్తులు, విదేశీ కంపెనీలు మిట్టల్, పోస్కో కంపెనీలకు కట్టబెట్టే ప్రయత్నం . జరుగుతున్నది 1700 రోజులుగా ఉద్యమం, విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ డిమాండ్ మేరకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం సొంత ఇనుప ఖనిజం గనులు ఉన్న ప్రతి స్టీల్ ప్లాంట్ కు ఖనిజం తవ్వడానికి టన్నుకు రూ.600 ఖర్చు అవుతుందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ టన్ను తవ్వడానికి మార్కెట్లో రూ.8 వేలు ఖర్చు వస్తుందన్నారు. సంవత్సరానికి 3,500 కోట్ల అదనంగా ఖర్చు అవుతుందని, దీనిని నష్టంగా చూపించి ప్రైవేటీకరణ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నది ఏపీ ప్రభుత్వం సీఎం చంద్రబాబు, బీహార్ నితీష్ కుమార్ సహకారంతో కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే ఉండాలని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకుని వచ్చి ఎన్నికల ముందు విశాఖ కార్మికులకు చంద్రబాబు నాయుడు చేసిన వాగ్దానాన్ని నిలుపుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గోస్వేర్ గుమ్మగట్ట, మండల కార్యదర్శి తిప్పేస్వామి, వజ్రకరూరు, మండల కార్యదర్శి సుల్తాన్, మండల కార్యదర్శి దుర్గన్న, తేజ, కలుగోడు మండల ఇంచార్జ్ రామాంజనేయులు, శ్రీనివాసులు, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్‌పై ప్రజలకు అవగాహనా ర్యాలీ

**బిక్కవోలు మార్చి15 సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలులో ప్రతి నెల మూడోవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ రహిత గ్రామాలు గాను మరియు ప్లాస్టిక్ వస్తువులను నివారించ వలసినదిగా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారి మరియు జిల్లా శిశు సంక్షేమ అధికారి కె.విజయ కుమారి,ఎంపీడీవో వి.శ్రీనివాస్, ఎమ్మార్వో బి.యస్.వి.వి. కృష్ణ, గ్రామ సర్పంచ్ ఎం.జ్యోతి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలను ప్లాస్టిక్ రహితని చేయాలని అదేవిధంగా చెత్త ద్వారా సంపద సృష్టించడంపై గ్రామ సభల పెట్టి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో నెలలో మూడవ శనివారం ఇటువంటి వినుత కార్యక్రమాల నిర్వహించడం జరుగుతుంది ప్రజలందరూ అవగాహన కల్పించుకుని మన గ్రామాలను మనమే పరిశు



భ్రంగా ఉంచుకోవాలని తద్వారా దోమలు అంటువ్యాధుల నుండి ప్రజలకు రక్షణ కలుగుతుందని వారు తెలిపారు ఆ విధంగా చేసేటట్లు ప్రజలచే ప్రతిజ్ఞలు చేయించారు.ఈ కార్యక్రమంలో మండల పరిపాలనాధికారి వి.డి.రత్న కుమార్



మరియు అంగన్వాడీ సిబ్బంది,మెడికల్ సిబ్బంది,పంచాయితీ సిబ్బంది,మండల సిబ్బంది పాల్గొన్నారు.

### ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించి భావితరాలకు

# భవిష్యత్తుని ఇవ్వడమే మన లక్ష్యం కావాలి

మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి

**మంత్రాలయం మార్చి 15 సూర్య న్యూస్** ప్లాస్టిక్ కవర్లను నిషేదించి ప్లాస్టిక్ రహిత బ్యాగ్స్ ను మనందరం ఉపయోగిద్దాం అంటూ సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రజలకు పంపిణి చేసిన






ఇంచార్జ్ ప్రతి మూడవ శని వారం మన ఆంధ్రప్రదేశ్ లో జరిగే స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరపవలసిందిగా సీఎం నారా చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి మరియు వారి సోదరులు ఎన్.రఘునాథ్ రెడ్డి నియోజకవర్గంలో పరిధిలో మాధవరం మరియు పెద్దకడుబుర్ టౌన్ లో పాల్గొనడం జరిగింది. అనంతరం టిడిపి ఇంచార్జ్ అధికారులు మరియు టీడీపీ నాయకులతో పాటు చీపుర పట్టి పరుశుభ్రత లో పాల్గొన్నారు. ఆ తర్వాత రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించి బావితరాలకు బంగారు భవిష్యత్తు ఇవ్వడం మన అందరి బాధ్యత అంటూ మాట్లాడారు.ఈ కార్యక్రమం లో పెద్దకడుబురు మండలం నాయకులు రమాకాంత్ రెడ్డి ,బసలదొడ్డి ఈరన్న ,కురువ మల్లికార్జున ,నల్లమల విజయ్ ,కోడిగుడ్ల యేసేబు , మీసేవ ఆంజనయ్య, రామాంజులు, వెంకటేష్, ఆంజనేయ్య గణేష్ మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### సేవ భారత్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గంగాధర్ సహకారంతో

# కేజీబీవీ విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**రాయదుర్గం మర్చి 15 సూర్య న్యూస్** శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు తనయుడు కాలువ భరత్ అనంతపురం పార్లమెంట్ జిల్లా ఏఐవైఎఫ్ అధ్యక్షులు కోట్రేష్ పాల్గొనడం



జరిగింది. అనంతరం వీరు మాట్లాడుతు విద్యార్థులు రాయదుర్గం పట్టణం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినులు పదవ తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలని తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థినిలు మరింత గా చదువులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ ప్రపంచాన్ని మార్చాలంటే చదువు ఒకటి ఆయుధం భారత రాజ్యాంగంలో భాగంగా సమాంతర హక్కులుగా ఈ భారత దేశ ప్రధాని మంత్రి నుంచి కింద స్థాయి చిరు ఉద్యోగులు వరకు మహిళలకు విద్యార్థులకు సమాంతర హక్కులు కల్పించబడ్డాయి. వాటిని గమనించి ముందుకు వెళ్తే ఉద్యోగాలు సాధించగలరని వారు తెలియజేశారు. విద్యార్థినిలు క్రమశిక్షణతో విద్యా విజ్ఞానం పట్ల పూర్తిస్థాయిలో నిమగ్నమై ఉద్యోగలు సంపాదించుకునేలా విద్యార్థినిలు అన్ని రంగాల్లో రాణించాలని పదవ తరగతి పరీక్ష సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో విద్యార్థినిలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేజీబీవి ఎస్ఓ వెంకటలక్ష్మి మేడం తోటి ఉపాధ్యాయురాలు ఏఐవైఎఫ్ తాలూక అధ్యక్షులు కుమార్ అఖిల బంధం సేవా సంస్థ అధ్యక్షులు నాగయ్య విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపియుడబ్ల్యూజే 2025 డైరీ ఆవిష్కరణ చేసిన ప్రదీప్ రెడ్డి

**మంత్రాలయం మార్చి 15 సూర్య న్యూస్ :** 2025 ఏపియుడబ్ల్యూజే డైరీ ని వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు, మంచాల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి ఆవిష్కరించారు. శనివారం ఎమ్మిగనూరు లో భీమ నిలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల




మేరకు ప్రదీప్ రెడ్డి ఏపియుడబ్ల్యూజే డైరీ ని జర్నలిస్టుల అధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం ఏపియుడబ్ల్యూజే కమిటీ సభ్యులు ప్రదీప్ రెడ్డి ని శాలువ కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. విలేకరులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపియుడబ్ల్యూజే తాలుకా అధ్యక్షులు వగరూరు జయరాజ్, ప్రధాన కార్యదర్శి హుశేని, కోశాధికారి షాబువలి, కార్యనిర్వాహక కార్యదర్శి సూర్యనారాయణ చార్యులు ,సాగర్,మండల గౌరవాధ్యక్షులు రానోజిరావు, మండల అధ్యక్షులు భీమరాయ, నాగరాజు, శివ రాం, వడ్డే వెంకట్ తదితరులు ఉన్నారు.

### పదవ తరగతి విద్యార్థులందరూ...

# ఉత్తీర్ణులు అవ్వాలి

: ప్రధానోపాధ్యాయులు శంకర్ నాయక్

**సి.బెలగల్ మార్చి 15 సూర్య న్యూస్** మండలంలోని ఇనగండ్ల గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయుల, విద్యార్థుల సమక్షంలో పదవ తరగతి విద్యార్థులకు సరస్వతీ పూజను పాఠశాలలో నిర్వహించారు,ఈనెల 17,సోమవారం నుండి పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరస్వతీ పూజలో పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మన





పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించాలని, అందుకు మీ ఉపాధ్యాయులు చెప్పిన ముఖ్యమైన ప్రశ్నలను స్పష్టంగా చదువుకొని అవగాహన చేసుకుని మర్చిపోకుండగా సోమవారం నుండి జరిగే పబ్లిక్ పరీక్షలలో మంచిగా రాసి ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తీర్ణులు కావాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ సరస్వతి పూజలో ప్రధానోపాధ్యాయులు శంకర్ నాయక్, ఉపాధ్యాయులు శ్రీధర్ బాబు, వాణి, కిరణ్ బాబు, మణి శ్రీ, దేవదాస్, శాంత కుమారి, సౌభాగ్య రావు తదితర ఉపాధ్యాయులు పాల్గొని పదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.


### ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించేందుకు ప్రజలందరూ...

# భాగస్వాములు కావాలి : ఎంపి కేశినేని శివనాథ్

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ఎంపి కేశినేని ఎమ్మెల్యే గద్దె

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి 15 సూర్య న్యూస్** విజయవాడ పర్యావరణానికి హానికరమైన 19 రకాల సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులను ప్రభుత్వం నిషేధించిందని, ఆ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం పూర్తిగా తగ్గించాలి. పర్యావరణాన్ని రక్షించుకోవాలంటే ప్రజల సహకారంతోనే సాధ్యం, ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కోరారు. పోల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఆటోనగర్ ఐలా సంస్థ, నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం మహానాడు రోడ్ లో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తో కలిసి పాల్గొన్నారు. ముందుగా అధికారులు, నాయకులు పర్యావరణాన్ని కాపాడతామని ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఆ తర్వాత ప్రభుత్వం నిషేధించిన 19 రకాల సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులపై ప్రజలకు అవగాహన కలిగించే పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ , ఎమ్మెల్యే గద్దె





రామ్మోహన్ పర్యావరణ పరిరక్షణం కోసం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా వుంచటంలో ప్రజలందరూ మరింతగా బాధ్యతగా వుండాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కోసం ప్రజలు రోజుకు కొంత సమయం కేటాయించి పరిసరాలను పరిశుభ్రంగా వుంచాలని కోరారు. అదే విధంగా ప్రజలందరూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి ,వాటి స్థానంలో పర్యావరణహితమైన సంచులను , వస్తువులను వాడటం అలవాట చేసుకోవాలన్నారు. తద్వారా కాలుష్యాన్ని తగ్గించే దిశలో ప్రయాణిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ పర్యావరణానికి హానికరంగా తయారైన సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను సమాజం నుంచి తరిమికొట్టాలంటే ప్రజల సహకారంతోనే సాధ్యం అన్నారు. మొక్కలు పెంపకం, పర్యావరణ పరిరక్షణ పై పిల్లలకు చిన్నప్పటి నుంచే అవగాహన పెంచాలన్నారు. ప్రతి ఒక్కరూ జూట్ సంచులను మాత్రమే వాడాలని, 120 మైక్రోన్లకంటే తక్కువగా ఉన్న ప్లాస్టిక్ కవర్లను వినియోగం పర్యావరణానికి హాని కలిగిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ శ్రీనివాస్, జెడ్.ఎమ్.ఎ.పి.ఐ.ఐ.సి జోనల్ కమిషనర్ కె.బాబ్జీ, ఐలా మాజీ అధ్యక్షుడు సుంకర దుర్గా ప్రసాద్, కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్ లతో పాటు స్థానిక ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# ప్లాస్టిక్ లేని గ్రామాలను తయారు చేద్దాం

**: ఎంపీడీవో రాణెమ్మ**

**సి బెలగల్ మార్చి 15 సూర్య న్యూస్** మండల కేంద్రంలో మండల స్థాయి అధికారులతో మండల అభివృద్ధి అధికారి రాణేమ్మ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెలలో




మూడవ శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర, పచ్చదనం- పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రతి గ్రామంలో ప్లాస్టిక్ రహిత గ్రామాలను చేయాలని మండల కేంద్రంలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ప్లాస్టిక్ రహిత గ్రామాల నిమిత్తము గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించాలని ఎంపీడీవో రాణేమ్మ మండల స్థాయి అధికారులకు సూచించారు. వెలుగు సిబ్బంది ప్లాస్టిక్ రహిత గ్రామాల ఫ్లకార్డులను ప్రదర్శించి ప్రజలకు ప్లాస్టిక్ పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి ఈశ్వరయ్య స్వామి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గోనే నాయక్, వెలుగు ఏపీఎం రమేష్, సి.బెళగల్ పంచాయతీ కార్యదర్శి సునీల్ రాణి పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల రీవెరిఫికేషన్ క్యాంపును...

# పరిశీలించిన ఎమ్మెల్యే తాతయ్య

**జగ్గయ్యపేట మార్చి15 సూర్య న్యూస్** ప్రభుత్వాసుపత్రిలో జరుగుతున్న సదరన్ రీ వెరిఫికేషన్ క్యాంప్ ను శనివారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)




సందర్శించారు.రీ వెరిఫికేషన్ కి వచ్చిన వారితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారికి టెంట్ ,కుర్చీలు, మంచినీటి సౌకర్యం,అల్పాహారాలను ఏర్పాటు చేశారు.తానే స్వయంగా అల్పాహారాన్ని దివ్యాంగుల దగ్గరికి వెళ్లిఅందజేశారు .అనంతరం డాక్టర్లతో మాట్లాడి అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరే విధంగా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర,కొఠారు సత్యనారాయణ ప్రసాద్, మైనేని రాధాకృష్ణ, కసుకుర్తి శ్రీనివాసరావు, కన్నెబోయిన రామలక్ష్మి, సంగెపు బుజ్జిబాబు, గొట్టే నాగరాజు, నకిరేకంటి వెంకట్, పేరం సైదేశ్వర రావు,మల్లెల కొండయ్య, వేదులాపురి సైదా, దువ్వల రామకృష్ణ, కాటగాని నరసింహారావు, చిలుకూరి వెంకటేశ్వర్లు,కమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సత్రం నందు అన్ని ఏర్పాట్లు

# తప్పకుండ ఉండాలి

**శ్రీశైలం(దేవస్థానం) మార్చి 15 సూర్య న్యూస్** శ్రీశైలం క్షేత్రం లో రాబోయే ఉగాది బ్రహ్మోత్సవాలు-2025 దృష్ట్యా శ్రీశైలం లోని సత్రాల నిర్వాహకులతో శనివారం




శ్రీశైలం సి ఐ ప్రసాదరావు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం నందు గత 2022 సంవత్సరంలో ఉగాది ఉత్సవాల సమయంలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా భక్తుల భద్రత, శ్రీశైల క్షేత్ర పవిత్రత మరియు ప్రతిష్ట దృష్ట్యా తగు జాగర్తలు తీసుకోవాలని సి ఐ మాట్లాడారు.శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దర్శనార్థం వచ్చే యాత్రికులు కోసం శ్రీశైలంలో త్రాగునీరు సమస్య తలత్తకుండా ప్రతి సత్రం ప్రధాన ద్వారం వద్ద శ్రీశైలం వచ్చిన భక్తుల కొరకు రెండు ఉచిత చల్లని వాటర్ ఫ్రిజ్ లు, దానికి ఇనుప చైన్ లతో కట్టిన నాలుగు గ్లాస్ లు శాశ్వతంగా ఏర్పాటు చేయవలసినదిగా తెలియచేయడమైనది.ప్రతి సత్రం నందు నెల రోజుల బ్యాకప్ తో కూడిన సీసీ కెమరాలు మరియు వాటిని ప్రతి రోజు మానిటరింగ్ కొరకు ఒక టెక్నీషియన్ ను నియమించుకోవాలని, ప్రతి సత్రం నందు గల వివిధ కేటగిరిల రూములు ధరల పట్టికను రిసెప్షన్ నందు కనబడే విధంగా ఏర్పాటు చేయవలసినదిగా తెలియచేయడమైనది ఎందుకంటే దళారులను నమ్మి భక్తులు మోసపోకుండా ఉండేందుకు పట్టికను ఏర్పాటు చేయాలన్నారు.శ్రీశైల క్షేత్ర%శీ% లో ఏపీ ఇండోమెంట్ ఆక్ట్ -1987 అమలులో ఉండటం వలన సత్రం మనగ్మెంట్ కు సంబంధించి ఎక్కువ మంది తో సత్రాలలో సభలు, సమావేశాలు నిర్వహించడం గొడవలు పడటం చేయరాదని అలాగే సత్రాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు అనగా జూదం, మద్యం సేవించడం, మాంసం తినడం వంటి పనులు చేయరాదని తగు సూచనలు చేశారు. కర్ణాటక భక్తుల తో మర్యాదగా ప్రవర్తించాలని సత్రాలకు ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు వచ్చి నప్పుడు వారి పూర్తీ వివరాలు అధార్ నెంబర్ తో సహా రిజిస్టర్ లో నమోదు చేసుకోవాలని సత్రాలకు అనుమానిత వ్యక్తులు వచ్చినప్పుడు వెంటనే పోలీస్ లకు తెలియపరచాలని సూచించారు.సత్రాలలో ఎవరినైన పని కోసం చేర్చు కునేటప్పుడు వారి Anticidents ప్రవర్తన గురించి విచారిచి పనిలో చేర్చుకోవాలి. సత్రాలలో పెట్టె ఆహారాన్ని ఫుడ్ సేఫ్టీ అధికారులతో తనిఖిని చేపిస్తుండాలని సత్రాల నిర్వాహకులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది.

## నియోజకవర్గం ప్రజానీకానికి ఏ కష్టం వచ్చినా వారి

# ఆపదలో తోడుగా ఉంటా..

**టీడీపీ ఇంచార్జ్ ఎన్.రాఘువేంద్ర రెడ్డి**

**మంత్రాలయం మార్చి 15 సూర్య న్యూస్** మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమన్ని నిర్వహించి సమస్యలను అర్జీ ద్వారా తెలియచేసిన




ప్రతి ఒక్కరికి ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని ప్రజలకు మరియు కూటమి నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటామని తెలియజేసిన మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్.రాఘువేంద్ర రెడ్డి అన్నారు.అనంతరం ఇంచార్జ్ మాట్లాడుతూ మంత్రాలయంలో వారానికి ఒక్కరోజు ప్రజా దర్బార్ నిర్వహించడమే కాకుండా ప్రతిరోజు ప్రతి గంట కూడా నియోజకవర్గ మా ప్రజా సమస్యల పైన మా కుటుంబం ఎప్పుడు పోరాడుతూ సమస్యలను పరిష్కరించడంలో ముందుంటుంది అంటూ మంత్రాలయం ప్రజానీకానికి ఏ కష్టం వచ్చినా వారి ఆపదలో తోడుగా ఉంటామని అన్నారు.


# దేవాదాయ శాఖ అధికారులు వైఫల్యం...!

**బ్రహ్మోత్సవాలలో అడుగడుగునా అంతులేని నిర్లక్ష్యం..!... ట్రయల్ రన్ కి నోచుకోని రథం..బగ్గు మంటున్న భక్తులు**

**ఈవో డౌన్ డౌన్ అంటూ నినాదాలు..పోలీసులు స్పందనతో శాంతించిన గ్రామస్తులు...ఈవో పై చర్యలు తీసుకునేనా..?**

**నెల్లూరు మార్చి 15 సూర్య న్యూస్.** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండ బిట్రగుంట బిలకుట క్షేత్రం ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో అడుగడుగు దేవాదాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపించింది. ఉత్సవాల ముందు నిర్వహించే సమన్వయ కమిటీ సమావేశం నుండి స్వామివారి కళ్యాణం రథోత్సవం నిర్వహణ వరకు అన్నింటిలోనూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఏటా ఉత్సవాలు సమన్వయ కమిటీ సమావేశం నుండి ఉత్సవాలు ఏర్పాటుపై దేవాదాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు మీడియా ద్వారా విస్తృత ప్రచారం కల్పించేవారు. ఈ ఏడాది ఉత్సవాలు ఎప్పుడు ప్రారంభమయ్యాయి ఎప్పుడు ముగిసాయో కళ్ళముందే మొత్తం ముగిసిపోయాయా అన్న రీతిలో భక్తుల్లో ఆవేదన నెలకుంది. వివిధ శాఖల అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు పర్యవేక్షించేవారు. ఈ దఫా సమన్వయ కమిటీ సమావేశం నుండి ఉత్సవాలు ఏర్పాటు వరకు కనీసం మీడియాకు సమాచారం కూడా ఇవ్వలేదు. చివరివరకు ఉత్సవాలకు సంబంధించి ఆహ్వాన పత్రికలు ఉత్సవాల షెడ్యూల్ ని కూడా మీడియాకు విడుదల చేయలేదు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కళ్యాణోత్సవానికి హాజరవుతున్న విషయాన్ని కూడా దేవాదాయశాఖ అధికారులు పట్టించుకోలేదు.మీడియాకు సైతం ఎటువంటి సమాచారం ఇవ్వలేదు.ఆటోల ద్వారా గ్రామాల్లో ప్రచారాన్ని కూడా నామమాత్రంగా నిర్వహించి మమా అనిపించారు. దీంతో దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మొక్కుబడులు కళ్యాణోత్సవం సందర్భంగా సామాన్య భక్తులు అవస్థలు వర్ణాతీతం.. ప్రతి బ్రహ్మోత్సవాలలో ఆనవాహితగా వస్తున్న కొన్ని సంస్కృతి సంప్రదాయాలను తొలగించినట్టు పలువురు భక్తులు నుండి ఆవేదన వ్యక్తం అయింది. కొత్త సంస్కృతిని కొండపై తీసుకొస్తున్నారు అంటూ పలువురు భక్తులు మండిపడ్డారు..కళ్యాణోత్సవం తర్వాత స్వామివారి తలంబ్రాలు పంపిణీలోనూ తీవ్ర







గందరగోళం నెలకొంది. స్వామి వారి తలంబ్రాలు అందకపోవడం పై భక్తులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

**ఉత్సవం ఏర్పాటులో...** కొండపై ఉత్సవాలు ఏర్పాటు విషయం నుండి అధికారులు తప్పిదాలు బయటపడుతున్న చక్కదిద్దుకునే దిశగా ఎటువంటి చర్యలు చేపట్టలేదు. హనుమంత సేవ రోజు బాణాసంచా పేలిన ఆటో దగ్ధమైన ఘటనలో గంట వరకు ఫైర్ ఇంజన్ కూడా రాలేదు. అంటే భక్తుల అభద్రతతో దేవాదాయ శాఖ అధికారులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరించారు అర్థం చేసుకోవచ్చు. గతంలో ఉత్సవాలు ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకు ఫైర్ ఇంజన్ కొండ దిగువనే అందుబాటులో ఉండేది. ఈ దఫా ఇటువంటి జాగ్రత్తలు అసలు పట్టించుకోలేదు. కీలకమైన రథోత్సవం విషయంలో కూడా అవే తప్పిదాలు చోటుచేసుకున్నాయి.. రథోత్సవం విషయంలో గతంలోనూ రథం ఒరిగిపోవడం వంటి పలు ఘటనలు చోటు చేసుకున్నాయి.దీంతో మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అధికారులు అందుకు భిన్నంగా వ్యవహరించారు. రథోత్సవానికి రథం సిద్ధంగా ఉందా లేదా అనే విషయాన్ని కూడా పట్టించుకోలేదు. రథోత్సవానికి ముందు రథాన్ని ట్రయిల్ రన్ వేయాల్సి ఉండగా దానిపైన అధికారులు దృష్టి సారించలేదు... రథాని కు వేసే చోప్పుల విషయంలో ఏటా వేసే వారికి కాకుండా కొత్త వారిని తీసుకోవడం వల్ల ప్రమాదానికి చోటు చేసుకుందని పలువురు భక్తులు తమ అభిప్రాయాలు తెలియజేశారు... దీంతో రథం కదిలిన కొద్ది నిమిషాల్లోనే చక్రాల వద్ద సమస్య ఏర్పడి రథోత్సవం నిలిచిపోయింది. చివరకు రథోత్సవాన్ని రద్దు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. దేవాదాయ శాఖ అధికారులు నిర్లక్ష్యం పై భక్తులు కొండ బిట్రగుంట పాత బిట్రగుంట ప్రజలు తీవ్రస్థాయిలో బగ్గుమన్నారు. ఈవో డౌన్ డౌన్ అని నినాదాలు చేశారు. ఆలయ ఈవో రాధాకృష్ణ చైర్మన్ మాలాద్రి పై అసహన వ్యక్తం చేశారు. అదేవిధంగా కొండపై ప్రైవేట్ వ్యక్తుల పెత్తనం కూడా పెరిగిపోయిందని మండిపడుతున్నారు.

## భక్త కనకదాస విగ్రహాన్ని విరాళంగా ఇవ్వనున్న

# హిందూపురం ఎంపీ బి.కె పార్థసారథి

**పెనుకొండ/పరిగి మార్చి 15 సూర్య న్యూస్** పరిగి మండలం శ్రీరంగరాజు పల్లి కురుబ కులస్తులు కురబల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాస విగ్రహ ప్రతిష్టాపనకు



సహకరించాలని హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథి ను కోరగా ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ నా వంతు సాయంగా విగ్రహాన్ని విరాళంగా అందజేస్తానని ఆయన పెద్ద మనసుతో తెలియజేశారు. అనంతరం శ్రీ రంగరాజు పల్లి కురువ కులస్తులు, కురబ కుల బాంధవులు పార్లమెంట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## 17-3-2025 నుండి 10 తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం

**దేవరపల్లి మార్చి 15 సూర్య న్యూస్ :** 17-3-2025 నుండి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయని దేవరపల్లి మండల విద్యాశాఖ అధికారులు మాణిక్యం తిరుమల



దాస్ కె ఆర్ఎస్ వివి అప్పారావులు తెలిపారు దేవరపల్లి మండలంలోని ఐదు పరీక్ష కేంద్రలలో మొత్తం1132 విద్యార్థులు పరీక్ష రాయబోతున్నారని పరీక్షల నిర్వహణ కొరకు ఐదు పరీక్ష కేంద్రాలను ఐదుగురుచీప్ సూపర్నెంట్ లను ఐదుగురు డిపార్ట్మెంటల్ అధికారులను 59 ఇ న్విజిలెటర్లు లను నియమిచడంజారిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థుల సౌకర్యార్థం బల్లలు మంచినీరు టాయిలెట్స్ మరియు ప్యాన్లు లైట్లు మొదలగు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.

# టెన్త్ లో టెన్షన్ వద్దు.. ప్లానింగ్ ముద్దు..!

**ప్రణాళికాబద్ధంగా చదివితే ఉత్తమమార్కులు పొందవచ్చు....టెన్త్ విద్యార్థులు ఆత్మస్థైర్యం కలిగి ఉండాలి**

**సబ్జెక్టుల వారీగా వ్యూహం అనుసరించాలి-విద్యార్థులకు నిపుణుల సూచనలు**

**మణుగూరు మార్చి 15 సూర్య న్యూస్ :** సాధారణంగా మార్చి, ఏప్రిల్ నెలల్లో విద్యార్థులకు పరీక్షలు ప్రారంభమవుతాయి. ఈ మాసాలు అంటేనే విద్యార్థులలో ఒక విధమైన భయం మొదలవుతుంది. వారిలో తెలియని డిఫెరేషన్ మొదలవుతుంది. బాగా చదవాలి, బాగా పరీక్షలు రాయాలి, మంచి మార్కులు తెచ్చుకోవాలనే ఆలోచనలు నిద్ర లేకుండా చేస్తాయి. మరికొందరూ మానసిక ఒత్తిడికి గురువుతారు. ఈసమయమే కీలకం తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థుల్లో మనోనిర్భరం నింపాలి. ఉద్వేగానికి గురికాకుండా చూసుకోవాలి కొన్నిజాగ్రత్తలు తీసుకుంటే సులువుగా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు మంచి మార్కులు కూడా తెచ్చుకోవచ్చునని పిల్లలకు మనోధార్యాన్ని కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మార్చి 21వ తేదీ నుంచి టెన్త్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అంటే ఇక కేవలం 6 రోజుల సమయం మాత్రమే ఉంది. మండల వ్యాప్తంగా 901మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వీరిలో ప్రభుత్వ స్కూల్స్ నుండి 62 మంది, ప్రవేట్ స్కూల్స్ నుండి 839 మంది టెన్త్ పరీక్షలు రాసేందుకు సిద్ధంగా ఉన్నారు. వీరంతా ఆత్మధైర్యం కోల్పోకుండా ధైర్యంగా తమ ప్రతిభను తమ చరిత్రను పేపర్ల మీద పెట్టి మరి జ్ఞానాన్ని పరీక్షించుకొని పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాల్సిన సమయం ఆసన్న మైంది. ఇలాంటి పరిస్థితులలో పరీక్షలు రాబోయే విద్యార్థిని విద్యార్థులు ఎలాంటి అసహనాలకు, భయభ్రాంతులకు గురికాకుండా తెలివిగా గుండెను నిర్భరం చేసుకొని సబ్జెక్టుల వారిగా పరీక్షలు ఎలా రాయాలి.? అనేఅంశాలకు కొందరు సీనియర్ ఉపాధ్యాయులు సూర్య వెలుగు ప్రతినిధితో ఈ క్రింది విధంగా పాలుపంచుకున్నారు.






**విద్యార్థులు దృష్టి సారించాల్సిన అంశాలు**

**నాగశ్రీ, జెడ్పి కో ఎడ్యుకేషన్ ప్రధానోపాధ్యాయురాలు**

సిలబస్ లో ఆయా సబ్జెక్టులు చాప్టర్లో సిలబస్ లను పరిశీలించాలి. ముఖ్యమైన చాప్టర్లను వెయిటేజ్ ఆధారంగా అత్యధిక వెయిటేజీ ఉండే అంశాలపైప్రత్యేక దృష్టి పెట్టాలి. ఇప్పటినుండి ప్రాక్టీస్ ఆధారిత ప్రిపరేషన్ కు ప్రాధాన్యం ఇవ్వాలి. అవగాహన ప్రతిస్పందన స్వీయ విశ్లేషణ నైపుణ్యాలు పెంచుకోవాలి. మ్యాథమెటిక్స్ సైన్సు సబ్జెక్టులకు సంబంధించి బేసిక్ కాన్సెప్ట్ ను బాగా అధ్యయనం చేయాలి. ప్రతి అంశాన్ని సొంతగా విశ్లేషించి, అందమైన అక్షరాలతో వేగంగా రాసేలా సాధన చేయాలి. పదాలు పేరాలు మధ్య తగినంత దూరాన్ని పాటించాలి. గొలుసు కట్టు రాతలు అక్షరంపై మరో అక్షరం రాయకూడదు. పెన్ను, పెన్సిల్ పట్టుకునే విధానం చక్కగా ఉండాలి. అక్షర దోషాలు లేకుండా సరిచూసుకోవాలి. మొదటి వరుసలో ఎంత బాగారాశామో చివరి వరకు చేతిరాతను అలాగే కొనసాగించాలి.

**నిజ జీవితంలో ఎదురయ్యే ఘటనలతో ప్రిపేర్ కావాలి: కె నాగేశ్వరరావు సైన్స్-1 ఉపాధ్యాయులు..** సైన్సు సబ్జెక్టులో పార్ట్-1 ఫిజికల్ సైన్స్ ఉంటుంది. ఇందులో అప్లికేషన్ అప్రోచ్ తో చదవడం ముఖ్యంగా.. ఆయా చాప్టర్ల అంశాలను నిజజీవిత ఘటనలతో అన్వాయించుకుంటూ ప్రిపరేషన్ సాగిస్తే... విషయాన్ని పరిజ్ఞానాన్ని సంపాదించుకోవచ్చు విషయం ఆస్వాదించడంతో పాటు ప్రశ్నించడం పరికల్పన చేయడం ప్రయోగాలు క్షేత్ర పర్యటనలు సమాచార నైపుణ్యాలు ప్రాజెక్టు పనులు చిత్రాలు వాటి ద్వారా భావా ప్రసారం వంటి వాటిని కృషి చేయాలి. కాంతి పరావర్తనం, కాంతివక్రీభవనం విద్యుత్ ప్రవాహం రసాయన బంధం పరమాణాల నిర్మాణం, కార్బన్ సమ్మేళనాలపై పట్టుసాధించాలి. మూలకాలు ధర్మాలు వర్గీకరణ రసాయన సమీకరణాలను బాగా ప్రాక్టీస్ చేయాలి. ఇలా చేయటం వల్ల లఘు తత్వ స్వల్ప బహుశాక ప్రశ్నలకు సులువుగా సమాధానం ఇచ్చే పట్టు లభిస్తుంది. ప్రశ్న ఎలా అడిగినా సమాధానం ఇచ్చే సంసిద్ధం విద్యార్థుల్లో లభిస్తే తద్వారా మంచి మార్కులు సాధిస్తారు.

**బొమ్మలు గీయడం ముఖ్యం.!**

**కె.పరమయ్య, సైన్స్-2 ఉపాధ్యాయులు**

సైన్స్ పేపర్ పార్ట్ -2 లో జీవశాస్త్రములో రాణించేందుకు అవగాహన క్రియా విశ్లేషణ నైపుణ్యాలను పెంచుకోవాలి. పుస్తకాల్లోనే ఆయా అంశాలకు సంబంధించి ఫ్లో చాట్లు దయా గ్రామ్స్లను సొంతంగా రూపొందించుకోవాలి. విశ్లేషణాత్మక త్రినాత్మక అధ్యయనానికి ప్రాధాన్యం ఇవ్వాలి. నేర్చుకున్న అంశాలను వాస్తవ పరిస్థితులలో అన్వయించే విధంగా చదవాలి. ప్రయోగాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలి. ప్రయోగ నిర్వహణ ప్రక్రియపై అవగాహన పొందడం ద్వారా మేలు చేస్తుంది. ఆయా అంశాలకు సంబంధించి చాప్టర్లో పేర్కొన్న అభ్యాసాలు సంబంధించి విశ్లేషణ కారణాలు, పోలికలు, భేదాలు, తెలుసుకొని చదవాలి. దయాగ్రమ్స్ విషయంలో భాగాలను గుర్తించడమే కాకుండా వాటి ప్రాముఖ్యతను వర్ణించగలిగే విధంగా ప్రాక్టీస్ చేయాలి. విద్యార్థుల్లో చదువుతోపాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి.

**అక్షర దోషాలపై దృష్టి సారించాలి:గౌరీ శంకర్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు...** మొదటి నుండి తెలుగు మీడియం చదివిన విద్యార్థులకు కొంచెం ఆంగ్లం అంటే భయం ఉండటం సహజం. కానీ ప్రణాళిక ప్రకారం చదివితే పదికి పది సాధించవచ్చు. మొదటి అక్షరం దోషాలపై దృష్టి సారించాలి. మంచి మార్కులు సాధించాలంటే వెర్బల్ నాన్ వెర్బల్ అంశాలను బాగాచదవాలి. ఉదాహరణకు.. లేబుల్స్ బారు దయాగ్రమ్స్ పై చార్ట్ అధ్యాయనం చేయాలి. సొంతగా క్రియేటివ్ ల నైపుణ్యం పెంచుకోవాలి. ఇందుకోసం పాత ప్రశ్నల పత్రాలు సమాధానములను పరిశీలించుకోవడం మేలు. ప్రతి పాఠం చివరిలో ఉండే కాంప్లివెన్స్ ప్రశ్నలపై దృష్టిపెట్టాలి. ప్రతి పాఠాన్ని సారాంశాన్ని గ్రహించి సొంతగా రాసుకునే అలవాటు చేసుకోవాలి. పద్యంలో ముఖ్యపదాలు, వీటితోపాటు పాఠ్యపు స్పీచ్ డైరెక్ట్ ఇన్ డైరెక్ట్ స్పీచ్, యాక్టివ్ వాయిస్ ఇన్ వాయిస్ ఫ్రీజ్ వర్క్ ఈవిషయంలో చదవడంతో పాటు ప్రాక్టీస్ కూడా చేస్తే మెరుగైన మార్కులు పొందేందుకు ఆస్కారం లభిస్తుంది. ఇలాంటి మరెన్నో మెలుకువల నేపథ్యంలోఎగ్జామ్ పేపర్ లో దృష్టి పెట్టి ఎగ్జామ్ రాస్తే పదికి పదిశాతం ఇంగ్లీషులో మార్కులు సంపాదించు కోవచ్చని పేర్కొన్నారు.

సూర్య
ఆదివారం 16 మార్చి, 2025

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే
# ఆరోగ్యంగా ఉంటాం

**చింతలపూడి మార్చి 15 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్



ఆదేశాల మేరకు ప్రతినెల మూడవ శనివారం ఏర్పాటుచేసిన స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యం పెంపొందుతుందని, అన్ని గ్రామాల్లో, ప్రజలు స్వచ్ఛందంగా త మ పరిసరాలను పరిశుభ్రం చేసుకో వాలని, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు బాధ్యతతో కార్యాలయ ప్రాంగణాలను శుభ్రపరుచుకోవాలని ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కోంద్రు దేవా, గుమ్మిశెట్టి భారతి సూచించారు. ఈ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈరోజు చింతలపూడి ప్రభుత్వం ఏరియా హాస్పిటల్ లో సూపరిండెంట్ డాక్టర్ ఏ. నారాయణరావు, ఆర్ఎంఓ డాక్టర్ జి.దీప్తి ఆధ్వర్యంలో ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా క్లీన్ చేసి పారిశుధ్య కార్మికులకు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు హ్యాండ్ వాష్ టెక్నిక్ ల పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రసూల్, డాక్టర్ అజయ్ ,డాక్టర్ దివ్య మరియు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## గుత్తిలో ఆగ్రో ఫారెస్ట్ పై అవగాహన కార్యక్రమం

**గుత్తి మార్చి 15 సూర్య న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని విరుపాక్షి రెడ్డి ఫంక్షన్ హాల్ నందు అగ్రో ఫారెస్ట్రీ 2024-25 ప్రోగ్రాం లో భాగంగా, స్థానిక వనరుల



నిర్వహించబడింది. ఆగ్రో ఫారెస్ట్రీ ప్రోగ్రాం 2024 -25 లో మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతంగా జరిగిన సందర్భంగా రైతులను ఆహ్వానించి వచ్చే సంవత్సరం నందు ఆగ్రో ఫారెస్ట్ పైన రైతులతో సలహాలు సూచనలు తీసుకోవడం జరిగినది . ఈ కార్యక్రమంలో రెండు వందల మంది రైతులు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా చేయడానికి విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని వక్తలు పేర్కొనడం జరిగినది. అనంతరం ప్రాజెక్టు అమలు, కార్బన్ క్రెడిట్స్, పర్యవేక్షణ, ఒప్పందాలు, విస్తరణ ప్రయోజనాలు, శిక్షణల గురించి రైతులకు తెలపడం జరిగినది. గ్రామాలకు కార్పొరేట్ మద్దతు లభించడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేశారు, ఇంకా చాలామంది రైతులకు ఈ రకమైన కార్యక్రమాలు అవసరం ఉందని అభిప్రాయపడ్డారు ,ఫీపోస్ల్ నుండి పెంచల్ కుమార్ ఇఫ్కో, నుండి మహబూబ్ వలి, సే ట్రీస్ సీఈఓ,హ్యాండ్స్ సీఈఓ, డ్రిప్ ఇరిగేషన్ ప్రయోజనాలను వినియోగించుకోవడం, అడవి జంతువుల దాడులను నివారించడానికి బయోఫెన్సింగ్ పద్ధతిని ఆచరించడంపై ప్రాముఖ్యత గురించి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అటవీ శాఖాధికారులు ,సే ట్రీస్ , రీజినల్ మనేజర్ మనోహర్ ప్రోగ్రాం మేనేజర్ పీరవాలి హాండ్స్ సీఈఓ యం..నారాయణస్వామి పీ . సి.ఓ శివ, తదితరులు హాజరు కావడం జరిగినది.

## జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు

**పామిడి మార్చి 15 సూర్య న్యూస్** పట్టణంలో మాన్యశ్రీ కాన్సీరామ్ 91వ జయంతిని పురస్కరించుకొని జయంతి సందర్భంగా కాల్ శ్రీరామ్ చిత్రపటానికి పూలమాలలు



వేశారు అనంతరం రాయిడికల్ పార్టీ ఆఫ్ ఇండియా అంబేద్కర్ ఈస్ట్ గుంటకల్లు నియోజకవర్గం ఇన్చార్జ్ జెన్నె చిన్న దుర్గప్ప ఆధ్వర్యంలో మాన్యశ్రీ కాన్సీరామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది ఆశయాలను కొనసాగించాలని ఈ నియోజకవర్గ ప్రజలు సమస్యల పట్ల ఎల్లవేళలా మేము అండగా ఉంటామని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయినటువంటి మాన్యశ్రీ కాన్సీరామ్ ఆలోచన విధానము కొనసాగిస్తామని పనిచేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి మండల అధ్యక్షులు ఎం రామాంజనేయులు గుంటకల్ ఇంచార్జ్ వీరేష్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## వినియోగదారుల ఉద్యమాన్ని
# ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**కాకినాడ బ్యూరో మార్చి15 సూర్య న్యూస్** వినియోగదారుల ఉద్యమ పితామహులు తిమ్మాజీరావు సత్యనారాయణలకు నివాళు లర్పించిన పౌరసంక్షేమ సంఘం ప్రపంచ



వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పూర్వ తూర్పు గోదావరి జిల్లాలో పేరొందిన వినియోగదారుల ఉద్యమ పితామహులుదివంగత పి ఎస్ ఆర్ కె తిమ్మాజీరావు హేజీబు సత్యనారాయణ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. స్థానిక రామారావు పేట గాయత్రి భవన్ లో సరిపెళ్ళ శ్రీరామ చంద్ర మూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమం నందు పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టం ప్రయోజనాలు ప్రజల్లోకి తీసుకువెళ్ళే విధంగా యువకులు కృషి చేయాలని కోరారు. నగర గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థులకు వినియోగదారుల రక్షణ చట్టం ప్రయోజనాలు హక్కులు బాధ్యతలు అంశం మీద వారిరువురికి అంకిత మిస్తూ ప్రత్యేకంగా ముద్రిస్తున్న పది వేల కాపీల పుస్తక ప్రతులను జూన్ నుండి ఉచితంగా పంపిణీ చేసే ఏర్పాటు చేస్తున్నామన్నారు. రైతుబజార్ మున్సిపల్ మార్కెట్ వినియోగ దారుల సంఘాలతో బాటుగా ఆగస్టు 15న 18మంది సీనియర్ సిటిజన్స్ తో గ్రేటర్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పలువురు సీనియర్ సిటిజన్స్ మహిళలు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి :సిఐటియు

**డోన్ మార్చి 15 సూర్య న్యూస్** గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.శివరాం,ప్యాపిలి మండల అధ్యక్షులు బి.రామాంజనేయులు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాసులు డిమాండు చేశారు. ఈ మేరకు ప్యాపిలి గ్రామ పంచాయతీ కార్యాలయం నందు శనివారం జరిగిన గ్రామసభలో ఎంపీడీవో శ్రీనివాసులు గారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలోనూ,రాష్ట్రంలోనూ పాలకులు జెండాలు మారుతున్నాయని కానీ పంచాయతీ కార్మికుల బ్రతుకులలో మాత్రం ఎటువంటి మార్పులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని,గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని,టెండర్ల విషయంలో హైకోర్టు తీర్పులు అమలుతో పాటు కార్మికులు పోరాడి సాధించుకున్న 551,132,142,680 జీఓలు అమలు చేయాలని, పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని, అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే విధులలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని సుమారు 13,500 గ్రామ పంచాయతీలలో మూడు కోట్ల మంది ప్రజలకు 28,000 మంది కార్మికులు సేవలు అందిస్తున్నారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు అవుతున్నదని అప్పటి నుండి ఇప్పటి వరకు తమ ప్రాణాలను పణంగా పెట్టి సమాజంలో ఇతరులు ఎవరూ చేయలేని పనులు వారు చేస్తున్నారన్నారు. ప్రజారోగ్యం,పర్యావరణాన్ని పరిరక్షిస్తూ ప్రజల ప్రాణాలు కాపాడుతున్నారని అటువంటి కార్మికుల బాగోగుల గురించి మాత్రం ఏ పార్టీ అధికారంలోకి



వచ్చినా ఎన్నికల ముందు మాయ మాటలు తప్ప ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. చాలీచాలని జీతాలతో ఆకలి బాధలను భరిస్తూ నిత్య దరిద్రంలో బతుకుతున్నారన్నారు. స్వచ్ఛభారత్,స్వచ్ఛాంధ్ర వంటి ఆకర్షణీయ నినాదాలతో హోరెత్తిస్తూ పత్రికలు,ఎలక్ట్రానిక్ మీడియా ప్రచారానికి మాత్రం వందల,వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని మంచి నీళ్లలా పాలకులు ఖర్చు చేస్తున్నారని అదే డబ్బు కార్మికుల సంక్షేమానికి ఖర్చు పెడితే వారి జీవితాలలో కూడా వెలుగులు చూడలేమా అని వారు ప్రశ్నించారు. నిత్యావసర సరుకుల ధరలు,కరెంట్ చార్జీలు, పెట్రోలు,డీజల్,వంట గ్యాస్ ధరలు విద్యా-వైద్య ఖర్చులు ఇంటి కిరాయిలు దిన దినానికి అనేక రెట్లు పెరుగుతున్నాయని అయితే వాటికి అనుగుణంగా జీతాలు మాత్రం పెరగకపోగా వచ్చే అరకొర జీతాలు కూడా సక్రమంగా రాకపోవడంతో కిరాణా షాపుల్లో సకాలంలో అప్పులు తీర్చ లేక అవమానాలకు గురికావాల్సి వస్తున్నదన్నారు. నిరంతరం కంపులో పనిచేస్తూ విష వాయువులు పీల్చుకుని నిత్యం రోగాల బారిన పడుతూ తమ బిడ్డలకు మూడు పూటలా కడుపునిండా తిండికూడా పెట్టుకోలేని దుస్థితి లో పంచాయతీ కార్మికుల జీవితాలు కునారిల్లుతున్నాయన్నారు. కావున సమస్యల పరిష్కారం కొరకు జరిగే పోరాటాలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఈనెల 17న జరిగే చలో విజయవాడ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నెట్టికల్, రంగస్వామి, బ్రహ్మయ్య, మహేంద్రనాయుడు, నాగరాజు, వెంకటరెడ్డి, ఆదిలక్ష్మి, లక్ష్మీదేవి, ఓబులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కావలి కుటుంబం ఆకలి కడుపులు నింపే
# పుణ్య కార్యక్రమం

**రాయదుర్గం మార్చి 15 సూర్య న్యూస్** ఆకలి బంధం స్వచ్ఛంద సేవా సంస్థ ఫుడ్ చాలెంజ్ లో భాగంగా ఆహారం పొట్లాలు అందిచారు రాయదుర్గం శనివారం ఆకలి



బంధం ఫుడ్ చాలెంజ్ అంటూ ప్రతినెల 1వ తేదీ మరియు 15వ తేదీలలో రాయదుర్గం పట్టణంలోని ఓ పూట ఆహారం కోసం ఎదురుచూస్తున్నవారికి ఆహారం పొట్లాలు అందించడం జరుగుతుంది. అందులో భాగంగా శనివారం శ్రీమతి కావలి కోమల గారు,శ్రీ కావలి కొత్రేష్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు గారి దంపతుల కుమారుడు కావలి మంజునాథ్,మరియు కావలి హేమ వారి పుట్టినరోజు సందర్భంగా వారి సహకారంతో రాయదుర్గం పట్టణంలోనే ఆహారం పొట్లాలు అందించడం జరిగింది. ఈ సందర్బంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ మా సేవలకు అనూహ్యస్పందనతో స్వచ్ఛందంగా ముందుకు వస్తూ ఆకలి బంధం సేవలలో భాగస్వామ్యం అవుతున్న దాతలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం నాగయ్య,బళ్లారి మారేష్,భార్థిక సురేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఆస్తులను ఎంతోమంది దర్జాగా కబ్జాలు చేసి
# అనుభవిస్తుంటే వాళ్లపై చర్యలు శూన్యం..!

**ఆంజనేయ స్వామి గుడిని కూల్చివేయడం న్యాయమా అన్ని అధికారులకి భక్తులు డిమాండ్**

**డోన్ మార్చి 15 సూర్య న్యూస్** పట్టణంలోని పేరంటాలమ్మ గుడి సమీపాన మున్సిపల్ స్థలంలో నిర్మించిన ఆంజనేయస్వామి దేవాలయంతో పాటు ఆయన విగ్రహాన్ని కూడా



ధ్వంసం చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తించిన మున్సిపల్ అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలని భక్తులు మీడియా ద్వారా డిమాండ్ చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం డోన్ పట్టణంలో చాలా చోట్ల ప్రభుత్వ స్థలాలను కళ్ళు ఉన్న బడా నేతలు కబ్జాలు చేసి దర్జాగా అనుభవిస్తున్న వారిపై చర్యలు తీసుకోకుండా కళ్ళు లేని భగవంతునిపై చర్యలు తీసుకొని ఆయన గుడిని ధ్వంసం చేయడం ఏమి న్యాయమని ఇప్పటికైనా అధికారులు తక్షణం ఆంజనేయస్వామి గుడిని ధ్వంసం చేసిన చోట తిరిగి పునర్నిర్మించేలా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు తెలిపారు.

## ప్లాస్టిక్ ను నిషేధించాలని గ్రామసభలో తీర్మానం

**జగ్గయ్యపేట మార్చి 15 సూర్యన్యూస్** స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట మండలం ముక్తేశ్వరపురం గ్రామంలో శనివారం గ్రామ సభ నిర్వహించారు.




సర్పంచ్ షేక్ అస్మతున్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నిషేధించాలని తీర్మానించారు. అనంతరం పరిశుభ్రతపై స్థానిక ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించి విద్యార్థులు ఉద్యోగులు స్థానిక ప్రజలతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. మానవాళి మనుగడకు మహమ్మారిలా మారిన సింగిల్ యూస్ ప్లాస్టిక్ను అందరూ సమిష్టిగా నిరోధించాలని నినదించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి శ్రీనివాస్ రెడ్డి,పంచాయతీ ఉద్యోగులు సచివాలయ ఉద్యోగులు,ఆశా వర్కర్లు అంగన్వాడీ వర్కర్లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పెడన నియోజకవర్గంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను
# ప్రారంభించిన ఎంపీ వల్లభనేని బాల

**కృష్ణా/బ్యూరో మచిలీపట్నం మార్చి 15 సూర్య న్యూస్:** పెడన నియోజకవర్గంలో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాల సౌరి , పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ





ప్రసాద్, మాజీ డిప్యూటీ స్పీకర్ వేదవ్యాస్ పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారికి ఆయా గ్రామాల్లోని ప్రజలు ఘనస్వాగతం పలికారు. కృత్తివెన్ను మండలం నీలిపూడి గ్రామంలో రక్షిత మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేసిన మైక్రో ఫిల్టర్లను ఎంపీ బాల సౌరి ప్రారంభించారు. అంతేకాకుండా ఆయా గ్రామాల్లోని సిసి రోడ్లను కూడా ఆయన ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పెడన మండలం బల్లి పర్రు గ్రామంలో ఎంపీ వల్లభనేని బాల సౌరి, ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొని చీపుర్లు పట్టి రహదారులను ఊడ్చి గ్రామానికి తమ మద్దతు తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటిస్తే తద్వారా ఆరోగ్యంవంతమైన సమాజం సాధ్యమవుతుందన్నారు. అక్కడ నుండి తిరిగి బయలుదేరిన వారు కృత్తివెన్ను మండలం యండపల్లి గ్రామంలో వారు పర్యటించి నూతనంగా నిర్మించిన వంతెనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రజలను ఎంపీ వల్లభనేని బాల సౌరి ఉద్దేశించి మాట్లాడుతూ నేను పిఠాపురం ఎమ్మెల్యే తాలూకా అని అనగానే అక్కడ ఉన్న జనసైనికులు కేరింతలు కొట్టారు బటన్ నొక్కిన ప్రభుత్వానికి బై చెప్పి పవన్ కళ్యాణ్ కు జై కొట్టిన మిమ్మల్ని ఎప్పటికీ మర్చిపోను అని తెలిపారు. ఈ పర్యటనలో కూటమి నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాలను ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాత సునిపెంటలో స్థానిక సమస్యలను
# పరిష్కరించాలి: సిపియం

**శ్రీశైలం ప్రాజెక్ట్ మార్చి 15 సూర్య న్యూస్** ప్రజా చైతన్య యాత్రలో భాగంగా శ్రీశైలం మండలం సునిపెంట గ్రామంలో ట్రెజరీ ఏరియాలో సచివాలయం నంబర్ మూడు వెనుక భాగంలో సిపియం పార్టీ నాయకులు పర్యటించి స్థానిక సమస్యలను స్థానికులను అడిగితెలుసుకోని పర్యటించడం జరిగింది. ఈ కార్యక్రమనికి సిఐటియు శ్రీశైలం మండల అధ్యక్షులు దర్శనం నాగరాజు అధ్యక్షత వహించినారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం మండలం సిపియం పార్టీ మండల కార్యదర్శి మునిపాటి చిన్న మారెన్న ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈఏరియలో స్థానికులు సిపియం పార్టీ దృష్టికి చాలా సమస్యలు తీసుకొచ్చారు. ఈ ఏరియాలో వీధిలైట్లు వెలగడం లేదు రాత్రిపూట అడివి జంతువులు సంచరించడంతో రాత్రి పూట జనాలు బయట తిరగాలంటే భయాందోళనలకు గురవుతున్నారు. తక్షణమే వీధి లైట్లు వెలిగించాలి అలాగే కోన్ని ఏరియా లో వీధిలైట్లుస్తంభాలు లేవు స్తంభాలు ఏర్పాటు చేసి వీధిలైట్లు వెలిగించాలి ఇంటింటికి కుళాయి లేవు రానున్నది ఎండల కాలం కాబట్టి ఇంటింటికి




కులాయి కనెక్షన్ ఇప్పించి వాళ్లకి నీటి సమస్యలను లేకుండా చూడాలని అన్నారు. సి.సి.రోడ్లు లేవు సిసి రోడ్లు వేయించాలి కొన్ని కుటుంబాలకు రేషన్ కార్డులు లేవు రేషన్ కార్డులు ఇవ్వాలి అలాగే అర్హులైన వారికి అంతోధయ కార్డులు ఇవ్వాలి పింఛన్లు లేనివారికి పింఛన్లు మంజూరు చేసి ఆదుకోవాలి అలాగే ఎవరైతే నివాసం ఉంటున్నారో వారి ఇళ్ళకి వారి కే ఇంటి పట్టాలు ఇవ్వాలి ఈ సమస్యలను ప్రజలు సిపియం. పార్టీ దృష్టికి తెలియజేయడం జరిగిందన్నారు. ఈ సమస్యలను కూటమి ప్రభుత్వము, అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించి ప్రజలను అదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శిలు యం మల్లికార్జున, నాగ వెంకటేశ్వర్లు, ప్రకాష్, సురేష్,గోపాల్ నాయక్ స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం,కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు

**సీఎం చంద్రబాబు కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది**

**ఎనిమిది నెలల్లోనే అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్**

**75 లక్షల నిధులతో బీటీ రోడ్ నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి సవిత**

**పెనుకొండ /రొద్దం మార్చి 15 సూర్య న్యూస్ :** అభివృద్ధిని సంక్షేమాన్ని రెండు కళ్ళుగా భావించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో





దూసుకుపోతొందని మంత్రి సవిత తెలిపారు. రొద్దం మండలం పెద్దగువ్వలపల్లి గ్రామము నుండి కల్లుకుంట క్రాస్ వరకు 75 లక్షల రూపాయల నిధులతో బీటీ రోడ్ నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి సవిత,సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల హామీలలో భాగంగా ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటి నెరవేస్తున్నామని మంత్రి తెలిపారు.రొద్దం మండల వ్యాప్తంగా ఇప్పటికే 73 పనులు 5 కోట్ల 75 లక్షల రూపాయల తో పనులు పూర్తీ చేశామని మంత్రి తెలిపారు. అదేవిధంగా త్వరలో నల్లూరు నుండి దందేపల్లి క్రాస్ వరకు 1 కోటి 20 లక్షల రూపాయలతో బీటీ రోడ్ నిర్మిస్తామని, దొడగట్ట నుండి డి ఆర్ కొట్టాల కొరకు 1 కోటి 30 లక్షలతో బీటీ రోడ్డు వేయబోతున్నామని ,ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఇబ్బంది పడుతున్న నల్లురు నుండి కల్లుకుంట బ్రిడ్జి 2 కోట్ల 80 లక్షల రూపాయలతో అతి త్వరలో పూర్తి చేయబోతున్నామని మంత్రి తెలిపారు. ఎన్నికల హామీలో భాగంగా,ఇచ్చిన మాట ప్రకారం గానే 4,000 రూపాయలు పెన్షన్ కోడి కూయకముందే లబ్ధిదారులకు ఇస్తున్నామని ,ఇచ్చిన మాట ప్రకారం గానే సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇంటికి వచ్చి చేరుతున్నాయన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశ పెట్టామని ,రొద్దం మండల వ్యాప్తంగా 44 గోకుల షెడ్లు నిర్మించామని, త్వరలో మరిన్ని గోకులాలు నిర్మిస్తామని మంత్రి సవిత తెలిపారు,ఎంజేపీ స్కూల్ నిర్మాణానికి 20 కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి పనులు జరుగుతున్నాయని ,పేదవాడి ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ పున: ప్రారంభించి 5 రూపాయల కె పేదవాడి కడుపునింపుతున్నామన్నారు. అదేవిధంగా రైతులకు నాణ్యమైన కరెంటు అందించడం దొడగట్టలో సబ్స్టేషన్ నిర్మాణం కూడా త్వరలో పూర్తి చేయబోతున్నామని మంత్రి సవితమ్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 18న డప్పు కళాకారుల ధర్నా

**జగ్గయ్యపేట మార్చి15 సూర్య న్యూస్ :** ఈనెల 18వతేదీన విజయవాడ ధర్నా చౌక్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డప్పు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రస్థాయి డప్పు



కళాకారుల సంఘం ధర్నాను డప్పు కళాకారులు పాల్గొని జయప్రదం చేయాలని ఎన్టీఆర్ జిల్లా డప్పు కళాకారుల సంఘం కార్యదర్శి ఎం కుటుంబరావు కోరారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట, రామచంద్రుని పేట,అనుమంచిపల్లి గ్రామాలలో శనివారం డప్పు కళాకారుల సంఘం సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కుటుంబరావు మాట్లాడుతూ ఇటీవల అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం డబ్బు కళాకారుల పెన్షన్ లను తొలగించడమే లక్ష్యంగా పనిచేస్తుందని,డప్పు కళాకారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. డప్పు కళాకారులకు ఆరోగ్య సమస్యలు, పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా 10 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని,డప్పు కళాకారులకు ప్రభుత్వమే డప్పులు, గజ్జలు, డ్రెస్సులు ఇవ్వాలని, డప్పు కళాకారులకు బస్ ప్రయాణ సౌకర్యంలో రాయితీ కల్పించాలని, డప్పు కళాకారుల పెన్షన్ వయసు 40 సంవత్సరాలకు తగ్గించాలని, డప్పు కళాకారుల పిల్లలకు కార్పొరేట్ పాఠశాలలో రాయితీ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి, జగ్గయ్యపేట మండలాల డప్పు కళాకారు సంఘం కార్యదర్శులు గుడేటి ఆదాం, కూచిపూడి చిట్టిబాబు,డప్పు కళాకారుల సంఘం సభ్యులు కూచిపూడి జయరాజు,తమలపాకుల పుల్లయ్య, ధారా వెంకటరత్నం, మాడుగుల చిన్నబ్రహ్మం, పాతకోటి గురవయ్య, యేసు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ సర్వేశ్వర స్వామి ఆలయ**

## పునః ప్రతిష్ట కార్యక్రమంలో కొండబాబు

**కాకినాడ బ్యూరో మార్చి 15 సూర్య న్యూస్** జగన్నాధపురం నందు కొలువుతీరుయున్న శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ సర్వేశ్వర స్వామి ఆలయ పునః ప్రతిష్ట





కార్యక్రమంలో కాకినాడ సిటీ శాసనసభ్యులు కొండ బాబు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అనంతరం హంపి విరుపాక్ష విద్యారణ్య మహాసంస్థానం పీఠాధిపతులు జగద్గురు శంకరాచార్యులు వారు శాసనసభ్యులు వనమాడి కొండబాబుకు ఆశీర్వచనం అందించారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర గల జగన్నాధపురం శ్రీ సర్వేశ్వర స్వామి ఆలయం శిధిలా వ్యవస్తకు చేరుకోవడంతో దాతలు సహకారంతో ఆలయ పునః నిర్మాణం చేపట్టడం జరిగిందని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆలయ నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎండోమెంట్ నిధులు నుండి కోటి రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని హంపి పీఠాధిపతులు జగద్గురు శంకరాచా ర్యులు మరియు తుని తపోవనం మఠాధిపతులు సచ్చిదానంద సరస్వతి మహాస్వామి చేతులు మీదుగా శ్రీ సర్వేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరగడం చాలా సంతోషకరమని ఆ సర్వేశ్వర స్వామి ఆశీస్సులతో కాకినాడ నగరం మరింత అభివృద్ధి చెంది నగర ప్రజలు ఆయురారోగ్యాలతో జీవనం సాగించాలని కోరుకుంటున్నానని ఆలయ పునః నిర్మాణానికి సహకరించిన దాతలు ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మేడిశెట్టి బుజ్జి, గెద్దం పూర్ణ చంద్రశేఖర్, చింతా పేర్రాజు, మేడిశెట్టి చిన్ని, చొక్కా గిరి, పాలిక నాని, అంగాడి దుర్గారావు, పిర్ల రాంబాబు, బొడ్డు శివాజీ, బూడి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# 18వ తేది రోజు డప్పు కళాకారుల మహాధర్నా

**డప్పు కళాకారుల సమస్యలు పరిష్కరించాలి... ఈ మహాధర్నా విజయవంతం చేయండి - ఏపీ డీకేఎస్ & కెవిపిఎస్ నాయకులు**

**శ్రీ సత్యసాయి బ్యూరో మార్చి 15 సూర్య న్యూస్** ఈనెల 18వ తేదీన విజయవాడ ధర్నా చౌకు వద్ద జరుగు డప్పు కళాకారుల మహాధర్నాను జయప్రదం చేయండి,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని రకాల పెన్షన్లు సక్రమంగా పంపిణీ చేస్తాం అని అధికారంలోకి వచ్చిన తర్వాత డప్పు కళాకారులపై వివక్షతో పార్టీల పేరుతో 5 ఎకరాల భూమి ధనవంతులు విచారణ పేరుతో ఈరోజు డప్పు పెన్షన్లను తొలగించడం చాలా దుర్మార్గమైన చర్య అని కెవిపిఎస్ గా ఖండిస్తున్నాం 2018 అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం సాధారణ మరియు వితంతువుల పెన్షన్ 300 రూపాయలు ఇచ్చేది డప్పు కళాకారులను గుర్తించి డప్పు కళాకారులకు 1000 రూపాయలు పెన్షన్ ఇవ్వడం జరిగింది తరువాత గుర్తింపు కార్డులతో పాటు 3000 రూపాయలు ఇవ్వడం జరిగింది 2021 వ సంవత్సరం వైసిపి ప్రభుత్వం డప్పు కళాకారులకు డప్పు,డ్రస్సు, గజ్జలు,ఇవ్వడం జరిగింది. 2023 2024 సంవత్సరంలో అన్ని రకాల పెన్షన్ల పెంచడం జరిగింది డప్పు కళాకారుల పెన్షన్ పెంచలేదు ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం ఎలాంటి వివక్ష లేకుండా డబ్బు పెన్షన్ 7000 రూపాయలు డప్పు డ్రెస్సు గజ్జలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం మరియు కులావివక్ష



వ్యతిరేక పోరాట సంఘం కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.శ్రీ సత్య సాయి జిల్లాలో ఉన్న డప్పు కళాకారులందరు పాల్గొని ఈ మహాధర్న కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జి హనుమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వి రమణ జిల్లా సహాయ కార్యదర్శి ఎం వెంకటేశులు సోమందపల్లి మండల నాయకులు మురళి,రవి తదితరులు పాల్గొన్నారు.

**స్వచ్ఛ భారత్ సాధనకు ప్రతి ఒక్కరూ...**

## చిత్తశుద్ధితో కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. ఐ.ఏ.ఎస్**

**గుంతకల్లు మార్చి 15 సూర్య న్యూస్ :** స్వచ్ఛ భారత్ సాధనకు ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. శనివారం





గుంతకల్లు మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొన్నందుకు అభినందిస్తున్నానన్నారు. అన్ని రంగాల్లో ప్లాస్టిక్ వాడుతుంటే పర్యావరణం, పరిశుభ్రత దెబ్బతింటుందని, ప్రతి ఒక్కరిపై పర్యావరణం శుభ్రంగా చేసుకోవాల్సిన బాధ్యత ఉందని, ఇది చాలా బాధ్యతగా తీసుకోవాల్సిన అంశం అన్నారు. మనమందరం ఇంటి లోపల శుభ్రంగా పెట్టుకుంటామని, కార్యాలయంలో, వారు కూర్చునే సీటు వద్ద శుభ్రంగా ఉందా లేదా చూసుకొని శుభ్రం చేసుకోవాలన్నారు. కలెక్టరేట్ ని కూడా శుభ్రం చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపుమేరకు చిత్తశుద్ధితో అందరూ పరిశుభ్రత పాటించాలని, ఇది ఆరోగ్యానికి చాలా ముఖ్యమన్నారు. ప్లాస్టిక్ కప్పులు, ప్లేట్లు వాడి పారేశాక వర్షం వస్తే అక్కడ నీరు నిలువ ఉండి దోమలు వ్యాప్తి చెందుతాయన్నారు. ప్రజలందరి ప్రవర్తనలో మార్పు రావాలని దేశ ప్రధానమంత్రి పిలుపునిచ్చారని, ప్రవర్తనలో స్వచ్ఛత ఉండాలని, స్వచ్ఛభారత్ అనేది ప్రతి పౌరుడు చిత్తశుద్ధితో కృషి చేస్తేనే సాధ్యమవుతుందన్నారు.శానిటేషన్ లో ఏ సమస్యలు ఉన్నా నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీలో శానిటేషన్ కోసం అవసరమైన వర్కర్లను నియమించాలన్నారు. మున్సిపాలిటీకి అదనపు నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం అందరి చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భవాని, గుంతకల్లు పట్టణ టీడీపీ ఇంచార్జి నారాయణ స్వామి, మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్, ఆర్డీఓ శ్రీనివాస్ , డీఎల్డిఓ విజయలక్ష్మి, తహసీల్దార్ రమాదేవి, ప్రజాప్రతినిధులు, లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, ఆర్పీలు, సిఓలు, మెప్మా, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి

**ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా**

**వేంపల్లె మార్చి 15 సూర్య న్యూస్:** పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. శనివారం ట్రిపుల్ ఐటీలో



స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించేందుకు పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమన్నారు. దీంతో పాటు వీటిపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.జె.దీప్తి, అధికారులు కోటేశ్వరి, రమేష్, తిరుపతిరెడ్డి, అపర్ణ, కోనప్ప, విద్యా వాలంటీర్లు పాల్గొన్నారు.

**ఆర్థిక సాయం అందించిన...**

## జోడాల మిత్ర బృందం

**తాళ్ళపూడి మార్చి 15 సూర్య న్యూస్ :** మసీదులో నమాజ్ ముగించుకొని వస్తున్నచిడిపి గ్రామనికి చెందిన పీర్ సాహెబ్ అనే వ్యక్తిని అటు వైపునుంచి బైక్ పై వస్తున్న ఒక వ్యక్తి



ఢీకొట్టగా పీర్ సాహెబ్ కి పూర్తిగా చేతులు,కాళ్ళు, మొహం పై దెబ్బలు తగలగా రక్తం పూర్తిగా గడ్డ కట్టగా అతనిని డెల్టా హాస్పిటల్ లో ఐ.సి.యూ లో చేర్చారు అప్పటి నుండి ప్రతీ రోజు వేల రూపాయలు ఖర్చు అవుతుంది అని వారి మిత్రులు తెలియజేశారు మానవతా జిల్లా బ్లడ్ బ్యాంక్ డైరెక్టర్ మరియు ఏ.ఏస్. ఓ జోడాల వెంకట్ తన వాట్సాప్ స్టేటస్ ద్వారా అమౌంట్ కలెక్ట్ చేసారు అందులో డాక్టర్ అన్నపూర్ణ -1000 , విల్సన్ రాజు మాస్టారు -1000 , జోడాల వెంకట్ 700 , వినీత విమెన్ పోలీస్ -300 , మోహన్ మాస్టారు -1000 , కానిస్టేబుల్ జానీ -1000 , చల్లా వెంకట్రావు -500 , గణేశ్వరి పెద్దేవం -200 , నెక్కంటి శ్రీనివాస్ మాస్టారు 1000 , నయనశ్రీ దుర్గాసి 500 ,మైగాపుల ఆదిలక్ష్మి 500 ఇలపందు సత్యనారాయణ 300 మొత్తం 7500 రూపాయలు పీర్ సాహెబ్ వారి కుటుంబ సభ్యులు మిత్రులు ఐన సబీర్ భాష కు అందించుట జరిగినది వీరు హాస్పిటల్ లో అందిస్తారు అని జోడాల అన్నారు. ఆయన మాట్లాడుతూ కష్టం,బాధ, సాయం అనగానే స్పందించే స్నేహితులు ఉండటం నాకు పూర్వ జన్మ సుకృతం అని ఇంత మంది స్నేహితులను శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను అని జోడాల అన్నారు ఎంతో మంది ఆపదలో ఉన్నవారికి నా వంతు సేవ చేయుటకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాను అని అన్నారు.

## ఘనంగా కాన్షిరాం జయంతి వేడుకలు

**హిందూపురం మార్చి 15సూర్య న్యూస్ :** స్థానిక పట్టణం ఆబాద్ పేటలోని పార్టీ కార్యాలయం బిఎస్పీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్సిరాం 91వ జయంతి ని ఘనంగా జరుపుకున్న బీఎస్పీ



కార్యకర్తలు.. బహుజన ఉద్యమ పితామహుడు, డియస్4, బాంసెఫ్, బిఎస్పీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షిరాం 91వ జయంతి సందర్భంగా బిఎస్పీ హిందూపురం నియోజకవర్గం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరై బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు,బిఎస్పీ జిల్లా కోశాధికారి హరికుమార్,బిఎస్పీ సీనియర్ నాయకులు రిటైర్డ్ ఎమ్ ఇఓ పెన్నయ్య, టైలర్ శ్రీనివాస్లు మాట్లాడుతూ భారతదేశంలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా నిలబడి కులం వున్నంత వరకు కులంతోనే బహుజనులను సమీకరించి అన్ని సమస్యలకు పరిష్కారం రాజ్యాధికారం ఒకటే మార్గం అని భావించి 1984వ సంవత్సరంలో బిఎస్పీ పార్టీ స్థాపించి బెహన్ కుమారి మాయావతి ని ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి నాలుగుసార్లు ముఖ్యమంత్రి చేసిన ఘనత కాన్షీరాం గారిదేనన్నారు, బహుజనులకు రాజ్యాధికారం రుచి చూపించిన మాన్యులు కాన్షీరామ్ గారు రాజ్యాధికారం పోరాటం నేటి సమాజానికి ఆదర్శంగా తీసుకుని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లు రాజ్యాధికారం కోసం బిఎస్పీతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి, పలువరికి పంచిపెట్టి జయంతిని ఘనంగా నిర్వహించి నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు సమర్పించడమైనది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు సుబ్బరాయప్ప, పట్టణ కమిటీ ఉపాధ్యక్షులు మౌలాలి, నాయకులు సడ్లపల్లి నారాయణప్ప, గంగాధరప్ప, బాబు, ఖలందర్, చాంద్ బాషా, హుస్సేన్, ఈశ్వర్ , అంజన్నప్ప, రవికుమార్, నరసింహప్ప, ఆది,గంగాధర్, నారాయణ, హనుమంతరాయప్ప, కిరణ్, కొండప్ప, నరసింహులు, బండారు లక్ష్మీనారాయణ, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అధైర్య పడకండి అండగా నేనుంటా

**అనారోగ్యంతో బాధపడుతున్న తెదేపా కార్యకర్తలను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించిన రాష్ట్ర మంత్రి సవితమ్మ**







**పెనుకొండ /రొద్దం మార్చి 15 సూర్య న్యూస్** మండల పరిధిలో ని చిన్నమంతురు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వెంకటేష్ కుమారుడు సాయి గణేష్ అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన మంత్రి సవితమ్మ,రొద్దం మండలం కందుకూర్ల పల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త బడిగి ఆంజనేయులు పేరాలసిస్ వ్యాధితో బాధపడుతూ ఉండగా ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని పరామర్శించి వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందజేశారు.అధైర్య పడకండి అండగా ఉంటామని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలియజేసిన మంత్రి సవితమ్మ, ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం 16 మార్చి, 2025

## ఎస్ ఎస్ సి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**ఆత్రేయపురం మార్చి 15 సూర్య న్యూస్ :** మండలంలో ఈనెల 17వ తేదీనుండి ఏప్రిల్ 1 వరకు జరగనున్న ఎస్.ఎస్.సి. పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన సెంటర్లలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మండల విద్యాశాఖాధికారులు వర ప్రసాదరావు, పాచ్చా సాహెబ్ అన్నారు. ఆత్రేయపురం మండలంలో బాలురు 264,బాలికలు 303 కలిపి మండలంలో 567 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నరని అన్నారు. జి.ప ఉన్నత పాఠశాల ర్యాలీలో 229 మంది విద్యార్థులు, జి.ప ఉన్నత పాఠశాల పేరవరంలో 144 మంది విద్యార్థులు, ఎమ్.జి. ఎయిడెడ్ ఉన్నత పాఠశాల, ఆత్రేయపురంలో 194 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు అని వారు అన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిద్దాం - తహసిల్దార్ జనార్ధన్ రాజు

**పారిశుద్ధ్య పనులు యుద్ధ ప్రాతిపదికన జరగాలి - ఎంపీడీవో గిడ్డయ్య**

**లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరం భాగస్వామ్యలవుదాం - సర్పంచ్ సాకిరి భూపాల్**

**చిన్నగొట్టిగల్లు మార్చి 15 సూర్య న్యూస్:** కాలుష్య కారకమైన ప్లాస్టిక్ ను వాడడం నిషేధిద్దామని తాహసిల్దార్ జనార్ధన్ రాజు అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎంపీడీఓ గిడ్డయ్య ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని దిగ్విజయంగా విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గిడ్డయ్య మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల సమన్వయంతో పారిశుద్ధ్య కార్మికులు పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. తడి,పొడి చెత్తలను వేరు చేసే విధంగా,పారిశుద్ధ్య కార్మికులు చెత్త సేకరణను నిర్వహించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. భాకరాపేట సర్పంచ్ సాకిరి భూపాల్ మాట్లాడుతూ కాలుష్య కారకాలైన ప్లాస్టిక్, మురికి నీరు,చెత్త, పేడ దిబ్బలు వంటి వ్యర్థ పదార్థాలు మానవ జీవన మనుగడలపై దుష్ప్రభావాన్ని చూపెడతాయన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించినప్పుడే ఆరోగ్యావంతమైన జీవితం ప్రతి ఒక్కరికి సాధ్యమవుతుందన్నారు. అందుకోసం పారిశుధ్యం పనులు పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు , స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర ను సాధించే లక్ష్య సాధనలో భాగంగా ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఆయన పలువురికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఈ ఓ పి ఆర్ డి సోమశేఖర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు రామ్ మోహన్, గిరిబాబు, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ గిరి,మాజీ వైస్ ఎంపీపీ సునీత దామోదర్ , వి ఆర్ ఓ శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం, గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటరత్నం,ఏఎన్ యం రాధిక శోభ, ఆశ వర్కర్ పద్మావతి, చిట్టెమ్మ హంస మునెమ్మ, సంఘమిత్ర సాహిదా తదితరులు పాల్గొన్నారు.



### వైకాపా మండల కమిటీల ఏర్పాటుతో

## పార్టీ మరింత బలోపేతం

**- వైకాపా మండల ప్రధాన కార్యదర్శి కాకీపకీరప్ప**

**హొళగుంద మార్చి 15 సూర్య న్యూస్:** వైకాపా మండల కమిటీల ఏర్పాటుతో పార్టీ మరింత బలోపేతంగా మారడానికి ఆస్కారం ఉంటుందని వైకాపా పార్టీ మండలకమిటీ ప్రధాన కార్యదర్శి పకీరప్ప అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిటీ నందు ప్రాధాన్యత కల్పించినందుకు ముఖ్యంగా ఎమ్మెల్యే విరుపాక్షి మరియు ఇతర నాయకులకు మండల నాయకులకు ఆయన తమవంతుగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే పార్టీ తమపై ఎంతో నమ్మకంతో తమకు మండల కమిటీ నందు చోటు కల్పించినందుకు ఫలితంగా పార్టీ అభివృద్ధికి తమ వంతుగా కృషిచేసి పార్టీలో సైనికుడిలా పని చేస్తానని ఆయన అన్నారు. అలాగే రాబోయే ఎన్నికలకు కార్యకర్తలను బలోపేతం చేసి పార్టీ మరింత అభివృద్ధి చెందే విధంగా పనిచేస్తానన్నారు.

**హొలగుంద నూతనంగా ఏర్పాటైన వైకాపా మండల కమిటీ:-** పూల గుంద మండలం వైకాపా పార్టీ ఉపాధ్యక్షులుగా హుసేని, లక్ష్మప్ప, ప్రధాన కార్యదర్శులుగా శేషగిరి, భాస్కర్ రెడ్డి ,మల్లికార్జున, పకీరప్ప, కార్యదర్శులుగా చంద్ర ఈశ్వర్ రెడ్డి శిక్షావలి ఎల్లప్ప ఆంజనేయ కోశాధికారిగా దస్తగిరిని కేంద్ర కార్యాలయం నుండి మాజీ ముఖ్యమంత్రి వైకాపా పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాలను వెలువరించారు.



## సీఎం రేవంత్ రెడ్డితో పినపాక ఎమ్మెల్యే పాయం భేటీ


**అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం పట్ల హర్షం**

**ప్రతి పేద ఇంటి బిడ్డకు నాణ్యమైన విద్యను అందించాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం**

**యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు రూ. 200 కోట్లు**

**శ్రీ సీతారామచంద్రస్వామి వారి తీర్థప్రసాదాలు అందజేత**

**మణుగూరు మార్చి 15 సూర్య న్యూస్ :** ప్రపంచ స్థాయిలో పోటీ పడేలా తెలంగాణలో విద్యా వ్యవస్థను సీఎం రేవంత్ రెడ్డి తీర్చిదిద్దుతున్నారని, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వెల్లడించారు. శనివారం ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. మారుమూల గిరిజన నియోజకవర్గమైన పినపాక నియోజకవర్గం కు నిరుపేద విద్యార్థుల ఉన్నత భవిష్యత్తును, దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల కోసం తాను చేసిన విజ్ఞప్తిని గుర్తించి, నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తూ, రూ.200 కోట్ల నిధులను ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి కేటాయించారని ఆయన పేర్కొన్నారు. అందుకు కృతజ్ఞతా భావంగా ఈరోజు సీఎం రేవంత్ రెడ్డితో తాను ప్రత్యేకంగా భేటీ అయి, నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపి, సీఎం రేవంత్ రెడ్డికి భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి వారి తీర్థప్రసాదాలను అందజేసినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతో నియోజక వర్గానికి మంజూరైన రెసిడెన్షియల్ స్కూల్ లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్య, సౌకర్యాలు కల్పిస్తామని సీఎం తెలిపారని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రజా ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని అన్ని రకాల రెసిడెన్షియల్ స్కూళ్లను ఒకే గొడుగు కిందకు తీసుకువస్తున్నట్లు, వీటిని ఇకపై యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లుగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు. 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఈ క్యాంప్‌సలు ఏర్పాటు చేస్తారని, ఇందుకోసం రూ.5000 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. అలాగే మన నియోజకవర్గంలో ఏర్పాటు కానున్న స్కూలుకు రూ.200 కోట్లు నిధులు మంజూరయ్యాయని త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమవుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణలోని పాఠశాలల స్థితిగతులు మార్చేందుకు ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపడుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేసేందుకు శక్తివంచన లేకుండా తాను కృషి చేస్తానని తెలిపారు.



### స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా...

## జేఎన్టీయూకే ఇండోర్ స్టేడియంలో 20 సంచుల సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ సేకరణ

**కాకినాడ బ్యూరో మార్చి 15సూర్య న్యూస్** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జేఎన్టీయూకే ఇండోర్ స్టేడియంలో ది 15-03-2025 శనివారం ఉదయం జేఎన్టీయూకే ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ జి శ్యాం కుమార్ విచ్చేసి పరిసరాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా డాక్టర్ జి శ్యామ్ కుమార్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం నాడు వివిధ విభాగాల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమన్నారు. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిరోధించాలని వీటికి ప్రత్యామ్నాయంగా కాగితపు సంచులను వినియోగించాలన్నారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ఉద్యమంలో భాగస్వాములు అవ్వడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడంలో మన వంతు పాత్ర పోషించినట్లు అవుతుందన్నారు. ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని తగ్గించడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని పాటు ప్రకృతి సంపదను పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చు అన్నారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా 20 సంచుల సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ ను సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోధన మరియు బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





### ప్లాస్టిక్ రహిత సమాజమే...

## ప్రతి ఒక్కరి బాధ్యత:జిల్లా కలెక్టర్

**హిందూపురం మార్చి 15సూర్య న్యూస్** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా హిందూపురం శాసన సభ్యులు పద్మభూషణ్ శ్రీ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం పురపాలక కార్యాలయంలో శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ చేతన్ మరియు మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ స్వచ్ఛ ఆంధ్రా స్వచ్ఛ హిందూపురం ర్యాలిని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ర్యాలీ మున్సిపల్ కార్యాలయం నుండి రైల్వే స్టేషన్ రోడ్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ వరకు వెళ్లి అక్కడ మానవ హారంగా నిలబడి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ని ఉపయోగించకూడదని, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలని ప్రజలందరికీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సతీష్, మహాలక్ష్మి, అంజలి, మంజుల, నాగేంద్రమ్మా, ఆయుబ్, జిల్లా టీడీపీ అధ్యక్షులు అంజినప్పా, రాష్ట్ర కురువ కార్పోరేషన్ డైరెక్టర్ పరిమళ, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, మున్సిపల్ అధికారులు, టీడీపి నాయకురాలు వెంకటలక్ష్మి, విజయలక్ష్మి, చెన్నమ్మ, అరుణ,మెప్మా సిబ్బంది మరియు ఆర్పీ లు తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రత తోనే చక్కని ఆరోగ్యం

**స్వర్ణాంధ్ర..స్వచ్ఛ ఆంధ్ర పై అవగాహన ర్యాలి**

**నందవరం మార్చి 15 సూర్య న్యూస్** పరిసరాల పరిశుభ్రత తోనే చక్కని ఆరోగ్యం.లభిస్తుందని పంచాయితి కార్యదర్శి విజయలక్ష్మి,ఉప సర్పంచ్ శివారెడ్డి గౌడ్ అన్నారు. శనివారం నందవరం లో స్వర్ణాంధ్ర... స్వచ్ఛ ఆంధ్ర పై విద్యార్థులతో అవహగ ,ర్యాలి నిర్వహించారు. ఈ సంధర్భంగా స్థానిక పంచాయితి కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్ వరకు వరకు ర్యాలీ నిర్వహించి. బస్టాండ్ ప్రాంగణంలో మానవహారం చేపట్టారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ.ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలనీ తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి ,వాటి స్థానంలో పర్యావరణహితమైన సంచులను , వస్తువులను వాడటం అలవాట చేసుకోవాలన్నారు. తద్వారా కాలుష్యాన్ని తగ్గించే దిశలో ప్రయాణిస్తామని తెలిపారు.అలాగే ప్రతి ఒక్కరూ ఇళ్లతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో వెల్ఫేర్ అసిస్టెంట్ విరుపాక్షి,ఉపాధ్యాయులు,ప్రసాద్,బసవరాజు,సూర్య నారాయణ శెట్టి,నరసన్న,కోటేశ్వర ఆచారి, శాంతల,పార్వతి దేవి,సూర్య నారాయణ,విశ్వనాథ్, సిఆర్ పి ఉరుకుందు, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





### జిల్లాపరిషత్ సమావేశంలో పాల్గొన్న

## కాకినాడ పొలిటికల్ సైన్స్ విద్యార్థులు

**కాకినాడ బ్యూరో మార్చి 15 సూర్య న్యూస్** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజాపరిషత్ బడ్జెట్ మరియు సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న కాకినాడ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం యం ఎస్ఎన్ క్యాంపస్ పొలిటికల్ సైన్స్ విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల సమావేశం పని తీరు చర్చిస్తున్న అంశాలు సమస్యల పరిష్కారానికి సభ్యుల సూచనలు అధికారుల సమాధానాలను తదితరమైన వాటిని అధ్యయనం చేసారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ ఛైర్మన్ విప్పరి వేణుగోపాల రావు, కలెక్టర్ షణ్మోహన్, జెడ్పీ ముఖ్య కార్య నిర్వహణాధికారి వివిఎస్ లక్ష్మణరావు, యం.ఎల్.సిలు,జెడ్.పి.టి.సి లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. క్షేత్రస్థాయి అనుభవాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. ప్రశాంతిశ్రీ అన్నారు. ఈ సందర్భంగా పొలిటికల్ సైన్స్ విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు.ఈ ఎడ్యుకేషన్ టూర్ లో కోర్స్ కోఆర్డినేటర్ డా.కె.జోసఫ్ స్టీఫెన్, విభాగ సహాయ ఆచార్యులు డా.కె.హరిబాబు, డా.యం.గోపి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## ఎల్లార్తి దర్గా నిర్వహణ బాధ్యతలు చేపట్టిన షాపీర్

**హొలగుంద మార్చి 15 సూర్య న్యూస్:** మండలంలోని కులమతాలకు అతీతంగా అందరితో కొలవబడుతున్న ఎల్లార్తి హజరత్ షేక్షావలి శాషావలి దర్గాల నిర్వహణ బాధ్యతలను ఈవో ఇమ్రాన్ వక్ఫ్ బోర్డు అధికారులు శనివారం దర్గా నిర్వహణ బాధ్యతలను దక్కించుకున్న షాపూర్ భాషా కు ఆదివారం అధికారికంగా బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా ఈవో ఇమ్రాన్ మాట్లాడుతూ నేటి నుండి దర్గాల నిర్వహణ బాధ్యతలను 11 నెలల 15 రోజులకు గాను టెండర్ను దక్కించుకున్న షాకీర్ నిర్వహిస్తారని వారికి భక్తులు మరియు అందరూ సహకరించాలని సూచించారు. అంతేకాకుండా టెండర్ లో చూపించిన మేర నియమ నిబంధనలతో టెండర్ను దక్కించుకున్న షాపీర్ దర్గాల అభివృద్ధి జరిగే విధంగా తమ వంతుగా కృషి చేయాలని అన్నారు. దర్గా టెండర్ను తగ్గించుకున్న షాపీర్ మాట్లాడుతూ దర్గా బాధ్యతలను తమవంతుగా స్వీకరించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దర్గా అభివృద్ధికి పాటు పడతానని అన్నారు.



### వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి...

## దర్శన ఏర్పాట్లపై ఎమ్మెల్యే పరిశీలన

**శనివారం దర్శన ఏర్పాట్లపై లోటు పాట్లను భక్తులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే సత్యానందరావు**







**ఆత్రేయపురం మార్చి 15 సూర్య న్యూస్ :** వాడపల్లి వెంకటేశ్వర స్వామి భక్తులను శనివారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు భక్తులను అడిగి తెలుసుకున్నారు.అత్యంత శోభాయమానంగా,భక్తుల కోర్కెలు తీర్చే స్వామి వారిగా విరాజిల్లుతున్న కోనసీమ తిరుమల తిరుపతి ఆత్రేయపురం మండల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి దర్శనానికి ప్రతి శనివారం భక్తులు భారీగా తరలి వస్తున్నారని తగు ఏర్పాట్లను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పరిశీలించారు.స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తుల క్యూ లైన్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ నల్ల సూర్యచక్రధరరావుతో అన్నారు. శనివారం భక్తుల దర్శన విషయంలో ఎందుకు ఇబ్బంది తలెత్తుతున్నాయో పరిశీలించి భక్తుల మనోభావాలు దెబ్బతీయకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.అలాగే భక్తులకు త్వరిగతిన దర్శనం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.క్యూ లైన్లలో ఉన్న భక్తులను కలిసి దర్శన ఏర్పాట్లలో ఉన్న లోటు పాట్లను తెలియజేయాలని,అలాగే భక్తుల సూచనలు,సలహాలను తీసుకుంటామని సత్యానందరావు స్పష్టం చేశారు. అలాగే దేవస్థానం అధికారులకు తగు సూచనలు చేశామని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే సత్యానందరావు వెల్లడించారు. ప్రతి శనివారం భక్తులు పెరుగుతూ వస్తున్నారని వచ్చే భక్తుల తాకిడి దృష్టిలో ఉంచుకుని మరింత త్వరగా స్వామి దర్శనం అయ్యేలా ఆలోచన చేస్తామన్నారు.అనంతరం స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# ఉన్నతి రుణాల చెక్కులు పంపిణీ

### పాల్గొని పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**రావులపాలెం మార్చి 15 సూర్య న్యూస్ :** ప్రధాన మంత్రి అనుసుచిత్ జాతి అభ్యుదయ యోజన పథకం లబ్ధిదారులకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చెక్కులను





మరియు స్వయం సహాయక సంఘాల మహిళా వ్యాపార వేత్తలకు చెక్కుల పంపిణీ చేశారు. రావులపాలెం కొత్తకాలనీలో మండల మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర తెలుగురైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన డ్వాక్రా గ్రూపులు నేడు విశిష్ట ఫలితాలను ఇవ్వడంతో పాటు మహిళల ఆర్థిక స్థితిగతులను మెరుగు పర్చేందుకు దోహదపడిందని తెలిపారు. పది కోట్ల రూపాయల రుణాలు మండలంలో మహిళలు పొందబోతున్నారని చెప్పారు. మహిళలను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్ది, మహిళలను అన్ని రంగాల్లో భాగస్వాములను చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కష్టపడి చదివి ఉన్నత స్థానానికి చేరండి

### బత్తలపల్లిలో బీసీ బాలికల వసతి గృహం ప్రారంభం

### ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

**ధర్మవరం మార్చి 15 సూర్య న్యూస్** ధర్మవరం నియోజవర్గం బత్తలపల్లి మండలం అహర్నిశలు శ్రమిస్తూ లక్ష్యం దిశగా అడుగులేస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని రాష్ట్ర వైద్య





ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విద్యార్థినులకు సూచించారు. బత్తలపల్లిలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో నిర్మించిన బీసీ బాలికల వసతి గృహాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ శనివారం ప్రారంభించారు. విద్యార్థినుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం రూ.2 కోట్ల నిధులతో ఇటీవల ఈ వసతిగృహాన్ని నిర్మించింది. ఈ సందర్భంగా మంత్రి గారు వసతి గృహంలోని గదులను, విద్యార్థినులకు అందించనున్న సౌకర్యాలను పరిశీలించి, విద్యార్థినుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. మంత్రివర్యులు విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించారు. మీ ఎమ్మెల్యే ఎవరు? అని ప్రశ్నించగా, వారు సమష్టిగా సత్యకుమార్ యాదవ్ అని ఉత్సాహంగా బదులిచ్చారు. మంత్రి గారు మాట్లాడుతూ, తానూ ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాభ్యాసం పూర్తిచేసినట్లు తెలియజేశారు. విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తూ, "బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగండి, మీ భవిష్యత్తును మెరుగుపరచుకోండి" అంటూ సూచనలు చేశారు. బాలికలకు అధునాతన వసతులతో కూడిన హాస్టల్ అందుబాటులోకి రావడం చాలా ఆనందదాయకమని, విద్యార్థినులు చదువులో మరింత మెరుగ్గా రాణించడానికి ఇది మరింత సహాయపడుతుందని మంత్రి పేర్కొన్నారు. ఇందులో విశాలమైన వసతి గదులు, శుభ్రమైన వంటగది, తాగునీటి సౌకర్యం, లైబ్రరీ, చదువుకోడానికి ప్రత్యేక గదులు, మరియు ఇతర ఆధునిక వసతులు అందుబాటులోకి తెచ్చినట్టు ఆయన తెలిపారు. రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం విద్యార్థుల బాగోగుల కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, మున్ముందు మరిన్ని వసతులను సమకూర్చేందుకు కృషి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వం విద్యా రంగాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తోందని, విద్యార్థులకు అందుబాటులో మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, ఎంపీడీవో నరసింహనాయుడు, జడ్పిటిసి కోటి సుధా, కోటి బాబు, పాఠశాల హెడ్మాస్టర్ జయశ్రీ, పాఠశాల సిబ్బంది, బిజెపి నాయకులు కావేటి మల్లికార్జున, సురేంద్ర నాయుడు, డి. చెర్లోపల్లి నారాయణస్వామి, కార్యకర్తలు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సుందరపల్లి రాష్ట్రానికే ఆదర్శం

### ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి చెత్తను తగ్గించండి

### చల్లపల్లిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్- డీకే బాలాజీ

**కృష్ణా /బ్యూరో చల్లపల్లి మార్చి15 సూర్య న్యూస్:** పరిశుభ్రతలో స్వచ్ఛ సుందరపల్లి రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని, దీన్ని జిల్లాలోని ప్రతి పంచాయతీ స్ఫూర్తిగా తీసుకొని స్వచ్ఛ జిల్లాగా



తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా శనివారం చల్లపల్లి మండలం, చల్లపల్లి పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని స్థానిక ఎంపీడీవో కార్యాలయం, పట్టణ ప్రధాన సెంటర్లో జిల్లా కలెక్టర్ చీపురు పట్టి పరిసరాలను శుభ్రం చేశారు. వేరువేరుగా తడి పొడి చెత్త సేకరణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. సూర్యుడు ఉదయించక మునుపే చేపట్టిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని స్వచ్ఛ సుందరపల్లి కార్యకర్తలతో కలిసి పట్టణ పరిశుభ్రతకు పిలుపునిచ్చారు. పట్టణంలోని షాబుల్ బజారులో పర్యటించి ప్రజల నుంచి వేరువేరుగా సేకరిస్తున్న తడి పొడి చెత్తను పరిశీలించారు. అనంతరం ఆయన పట్టణ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా స్వచ్ఛ సుందరపల్లి కార్యక్రమం ద్వారా వందల మంది కార్యకర్తలు స్వచ్ఛందంగా ప్రతిరోజూ ఉదయం కొంత సమయాన్ని కేటాయించి చల్లపల్లి పట్టణాన్ని నిత్యం శుభ్రం చేసుకుంటూ రాష్ట్రంలో అందరికీ ఆదర్శంగా నిలిచారని, అదేవిధంగా ఈ పంచాయతీలో తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించే పద్ధతి సక్రమంగా జరుగుతోందని అభినందించారు. 80 శాతానికి పైగా ప్రజలు తడి పొడి చెత్తను వేరువేరుగా అందిస్తూ, అదే చెత్తను కంపోస్టు ఎరువుగా మారుస్తున్నారని, డంపింగ్ యార్డును సుందరంగా తీర్చిదిద్దారని కితాబిచ్చారు. ఇది జిల్లాలోని అన్నిపంచాయితీలకు స్ఫూర్తిదాయకమని, దీన్ని అందరూ ఆదర్శంగా తీసుకొని స్వచ్ఛ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. రాష్ట్రాన్నిస్వచ్ఛంగా, సుందరంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిందని, గత రెండు నెలలుగా ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందన్నారు. గత నెల తడి పొడి చెత్త వేరువేరుగా సేకరించడం అనే నేపథ్యం (థీమ్)తో కార్యక్రమం కొనసాగించామని, అయితే, ఈ నెల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం నేపథ్యంతో పని చేస్తున్నామన్నారు. ప్లాస్టిక్ వినియోగంలో ప్రధానంగా క్యారీ బ్యాగుల వాడకం పెద్ద సమస్యగా మారిందని, దాని స్థానంలో గుడ్డ సంచులు ఉపయోగించి ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం తగ్గించడం ద్వారా పెద్ద మొత్తంలో పోగయ్యే చెత్తను చాలావరకు తగ్గించవచ్చని, దానికి ప్రజల ఆలోచన విధానంలో మార్పు రావాలన్నారు. క్యారీ బ్యాగుల వినియోగాన్ని తగ్గించి, మార్కెట్ లేదా షాపులకు వెళ్లేటప్పుడు ఇంటి నుంచి గుడ్డ సంచులను తీసుకువెళ్లి ఉపయోగించాలని ఆయన కోరారు. షాపుల యజమానులు కూడా క్యారీ బ్యాగులను కాకుండా క్లాత్ లేదా పేపర్ బ్యాగులను మాత్రమే ఇవ్వాలని సూచించారు. రానున్న రోజుల్లో చల్లపల్లిలో క్యారీ బ్యాగుల వినియోగాన్ని పూర్తిగా తగ్గించి పేరుకుపోయే చెత్తను తగ్గించాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నంలో ప్రజలందరూ తమ సహకారాన్ని అందించి ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, పంచాయతీ కార్యదర్శి పి మాధవేంద్రరావు, ఎంపీడీవో ఏవీ రమణ, స్వచ్ఛ సుందరపల్లి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల నియోజకవర్గ సమస్యలను గాలికి వదిలేసిన జగన్

### ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయమని ప్రజలు కోరే రోజు దగ్గరలో ఉంది...స్వచ్ఛత శుభ్రత ప్రజల జీవన విధానం కావాలి

### స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ ర్యాలీలో పాల్గొన్న తెదేపా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

**పులివెందుల మార్చి 15సూర్య న్యూస్:** స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పులివెందుల పూలంగళ్ళ సర్కిల్ నుంచి పాత బస్టాండ్ వరకు శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ ర్యాలీని మున్సిపల్ కమిషనర్ రాముడు, చైర్మన్ వరప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి చీపురు చేత పట్టి వీధులను శుభ్రం చేశారు. ర్యాలీ అనంతరం ఎమ్మెల్సీ మెడికల్ కాలేజ్ వద్ద ప్రయాణికుల సహాయార్థం నిర్మించిన బస్సు షెల్టర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ స్వచ్ఛత శుభ్రత ప్రజల జీవన విధానం కావాలి చెత్త నిర్వహణ బాధ్యత పారిశుద్ధ్య సిబ్బందిది మాత్రమే కాదు ప్రజల్లో చైతన్యం రావాలని అన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం స్వచ్ఛతను కాపాడడం అనేది మనందరి బాధ్యత అని అన్నారు. ఆసుపత్రికి ప్రతినిత్యం వందలాది రోగులు, వారి సహాయకులు రాకపోకలు కొనసాగిస్తుంటారని వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బస్ షెల్టర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పులివెందుల నియోజకవర్గంలో ఇంకా ఎన్నో సమస్యలు పరిష్కరించవలసి ఉందని వాటికి సంబంధించిన నిధులను పులివెందుల శాసనసభ్యులు సేకరించడం మానేసి నాకు



ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తా లేకపోతే రాను అని మాట్లాడటం ఎంతవరకు సమంజసమని అన్నారు. పులివెందుల ప్రజలను 62,000 ఓట్ల మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపిస్తే కనీసం అసెంబ్లీకి వెళ్లి పులివెందుల నియోజకవర్గంలోని సమస్యల గురించి మాట్లాడటం మానేసి ప్రతిపక్ష హోదా గురించి అడుగుతావా అంటూ ఆయన నిలదీశారు. పులివెందుల నియోజకవర్గంలో అనేక రకాలైన తాగునీటి సమస్యలు, రోడ్డు సమస్యలు ఉన్నాయని గత ఐదు సంవత్సరాల నుంచి రైతులకు రబీ పంటలకు ఇన్సూరెన్స్ లెక్కలు కూడా మీ ప్రభుత్వంలో మంజూరు చేయలేకపోయారని అన్నారు. పులివెందుల నియోజకవర్గంలోని పండ్ల తోటలకు కనీసం నీరు కూడా అందించలేకపోయారని 35 కోట్లు ఖర్చు చేసిన పులివెందులలో అరటిపండ్ల కోల్డ్ స్టోరేజీని పూర్తి చేయలేకపోయావని ఎద్దేవా చేశారు. పులివెందుల నియోజకవర్గం లో రోడ్లు సరిగా లేక వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని మీ ప్రభుత్వంలో వందల కోట్ల రూపాయల నిధులు మంజూరైనా రోడ్లు ఎందుకు వేయలేకపోయారని అన్నారు. చక్రాయపేట మండలంలో నీటి సమస్య చాలా ఎక్కువగా ఉంది దానిని మీరు ఎందుకు పరిష్కరించలేకపోయారు. మా ఇంటి ఏ ప్రభుత్వం వచ్చాక చక్రాయపేట మండలంలోని ఏడు గ్రామాలలో పలుచోట్ల బోర్లు వేసి తాగునీటి సమస్యను తీర్చామని పేర్కొన్నారు. పులివెందుల నియోజకవర్గంలోని సమస్యలు తీర్చలేకపోతే వెంటనే మీ శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేయమని ప్రజలే నిన్ను కోరే రోజు దగ్గరలో ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి, బీజేపీ నాయకుడు భాను ప్రకాష్, తాళ్లపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, పులివెందుల ఆర్ అండ్ బి ఈఈ ఎంకె. మాధవి, డిఈ జగదీశ్వర్ రెడ్డి, ఆర్ అండ్ బి అధికారులు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# 10 తరగతి విద్యార్థులకు వసతులు కల్పించాలి

### సౌకర్యాలు కల్పించకపోతే ఆందోళన తప్పదు

**ధర్మవరం మార్చి 15 సూర్య న్యూస్** పట్టణం లో పత్రికా ప్రకటన జిల్లా అధ్యక్షులు నందకిషోర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 17 వ తేదీ నుండి ప్రారంభమయ్యే



2024- 2025 విద్య సంవత్సరము లో 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు కు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం (పీఎస్యు) జిల్లా అధ్యక్షులు నందకిషోర్ విజ్ఞప్తి చేశారు. శనివారం సత్య జిల్లాలో మీడియాతో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పరీక్ష కేంద్రాల్లో త్రాగు నీరు, ఫ్యాన్లు సౌకర్యం కల్పించాలి. పరీక్ష కేంద్రాల సమీపంలో జురాక్స్ సెంటర్ల ను మూసివేయాలి. ఆర్టీసీ బస్సులను గ్రామాల నుండి సకాలంలో పరీక్ష సమయానికి నడపాలి. మాల్ ఫ్యాక్టరీస్ నిర్వహించకుండా ప్రకటబందిగా పరీక్షలను జరపవలసినదిగా అదేవిధంగా పరీక్ష కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించకపోతే చీఫ్ సుపర్డెంట్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. మంచి మార్కులు సాధించి ఉపాధ్యాయులకు ,తల్లిదండ్రులకు, స్కూల్స్ కు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. సమావేశంలో పీఎస్యు నాయకులు ఉమేష్, సురేష్ ,గిరీష్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు గంగ కాలువకు గండి

### గండిపడిన 17వ బ్లాకు ఉపకాల్వ

**రుద్రవరం మార్చి 15 సూర్య న్యూస్** మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామానికి సమీపంలో ఉన్న తెలుగుగంగ 17వ బ్లాకు ఉపకాల్వకు గండి పడి తెలుగు గంగ నీరంతా





పంట పొలాల పైకి పారుతుందని గ్రామ రైతులు తెలిపారు. శనివారం గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు శ్రీరంగాపురం గ్రామానికి సమీపంలో ఉన్న 17వ బ్లాకు కాల్వకు తెలుగు గంగ నీరు పారుతుంది. దీంతో ఉపకాలువ క్రింద రైతులు వివిధ పంటలను సాగు చేసుకుంటున్నారు. గతంలో 17వ బ్లాకు ఉపకాల్వకు గండిపడి నీరంతా వృధాగా పంటల మీదకు పారిన విషయాన్ని సంబంధిత అధికారులకు రైతులు తెలియజేసినప్పటికీ స్పందించకపోవడంతో రైతులందరూ కలిసి తాత్కాలికంగా గండిని పూడ్చుకున్నారు . ఈ ఏడాది ఇదే ప్రాంతంలో గండిపడి సాగునీరంత పంట పొలాల మీదకు పారుతుందని రైతులు అధికారులకు తెలియజేసినప్పటికీ ఇంతవరకు స్పందించలేదని వారు తెలిపారు . ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి గండిని పూడ్చివేయాలని రైతుల కోరుతున్నారు.

# హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ లైనింగ్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సత్య కుమార్ యాదవ్

**ధర్మవరం మార్చి 15 సూర్య న్యూస్** ధర్మవరం నియోజవర్గం ముదిగుబ్బ మండలం, ములకవేముల క్రాస్ వద్ద హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ లైనింగ్ పనులకు రాష్ట్ర






ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ధర్మవరం నియోజక వర్గం సహా రాయలసీమ ప్రాంతంలోని ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి కృషి చేస్తుందని పేర్కొన్నారు. రూ. 936.7 కోట్లతో హంద్రీనీవా మెయిన్ కెనాల్ లైనింగ్ పనులు ముదిగుబ్బ మండలంలోని పట్నం వరకు 184 కిలోమీటర్ల హంద్రీనీవా మెయిన్ కెనాల్ లైనింగ్ పనులను రూ. 936.7 కోట్ల వ్యయంతో చేపట్టుతున్నట్లు మంత్రి తెలిపారు. ఈ పనులు పూర్తయిన తర్వాత కాలువ ద్వారా నీటి సరఫరా మరింత మెరుగవుతుందని, సాగునీరు అందుబాటులోకి వచ్చి రైతులకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. రూ. 319.6 కోట్లతో పుంగనూరు బ్రాంచ్ కెనాల్ పనులుపుంగనూరు బ్రాంచ్ కెనాల్లో పట్నం దగ్గర నుంచి తనకల్లు మండలంలోని కొక్కంటి క్రాస్ వరకు 75 కిలోమీటర్ల లైనింగ్ పనులను రూ. 319.6 కోట్ల వ్యయంతో చేపడుతున్నామని మంత్రి తెలిపారు. ఈ పనులు పూర్తి అయితే, ఈ ప్రాంత రైతులకు నీటి లభ్యత పెరిగి వ్యవసాయ భూభాగం విస్తీర్ణం మరింత పెరుగుతుందని వివరించారు. రాయలసీమ ప్రజల దాహార్తి తీర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది ఈ ప్రాజెక్టులు పూర్తి కాగానే ధర్మవరం పరిసర గ్రామాలకే కాకుండా రాయలసీమ మొత్తం ప్రజలకు నీటి కొరత సమస్య నుండి ఉపశమనం కలుగుతుందని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. తాగునీరు, సాగునీరు అందించడంలో ప్రభుత్వ సంకల్పాన్ని స్పష్టం చేస్తూ, ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, ప్రాజెక్టు మేనేజర్ వెంకటరావు, మండల అధ్యక్షులు అంజన్ రెడ్డి, మండల మాజీ అధ్యక్షులు సోమల ప్రకాష్ నాయుడు, డి. చేర్లోపల్లి నారాయణస్వామి, వైస్ ఎంపీపీ వెంకటరెడ్డి, ఎంపీటీసీ మంజునాథ్, అధికారులు కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభోత్సవం

### ఎమ్మెల్యే తనయుడు బండారు సంజీవ్

**రావులపాలెం మార్చి 15 సూర్య న్యూస్ :** ప్రజలు పూజించే దైవం కన్న కనిపించే దైవం లాంటి ప్రాణం నిలబెడుతున్న డాక్టర్ కె చేతులెత్తి నమస్కరిస్తారని ఎమ్మెల్యే తనయుడు యువ నాయకుడు బండారు సంజీవ్ అన్నారు. శనివారం పో డగట్లపల్లి గ్రామంలో యన్. టి. ఆర్ మెమోరియల్ ట్రస్ట్ జి. యస్. ల్ రాజమండ్రి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఆవిడి సత్యం జ్ఞాపకార్థం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమం లో బండార్ సందీప్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మంచి వైద్యం అందిస్తూ పేద మధ్య తరగతి వారికి మరింత సేవలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని వైద్యులతో అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలతో కలసి పాల్గొన్నారు.



### ఇండోర్ స్టేడియం ను పూర్తిస్థాయిలో నిర్మించాలని...

# అధికారులకు ఆదేశించిన కలెక్టర్

**హిందూపురం మార్చి 15సూర్య న్యూస్** స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ చొరవ తో ఇప్పటికే ఎంజీఎం ఇండోర్ స్టేడియం కు రెండు కోట్లు నిధులు మంజూరు చేయించారు. ఈ నేపథ్యంలో శనివారం నాడు శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ చేతన్ స్పోర్ట్స్ అధికారులతో కలిసి సందర్శించారు గతంలో పనులు ఆగి ఉన్న ఇండోర్ స్టేడియం పరిశీలించారు. స్టేడియం పూర్తి చేయడానికి సంబంధిత అధికారులకి సాంకేతిక వరమైన అంశాలను పరిశీలించి కార్య నిర్వహణ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇదే క్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ గుడ్డం కొనేరుకి సంబధించిన నిధులు త్వరిత గతిన మంజూరు చేయాలని , గుడ్డం కోనేరు ప్రజా ఉపయోగ కార్యక్రమం గా



ఇప్పుడు వస్తున్న గణేష్ పండుగ నిమజ్జనం లోపల పూర్తి చేసేందుకు చొరవ తీసుకోవాలని అభ్యర్థించారు కలెక్టర్ చేతన్ సానుకూలంగా స్పందిస్తూ ఆహూడా నుండి నిధులు తెప్పించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. అనంతరం ఎంజీఎం గ్రౌండ్ నందు మొక్కలు నాటి, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ముందుండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సతీష్, మహాలక్ష్మి, అంజలి, మంజుల, నాగేంద్రమ్మా, ఆయుబ్, జిల్లా టీడీపీ అధ్యక్షులు అంజినప్పా, రాష్ట్ర కురువ కార్పోరేషన్ డైరెక్టర్ పరిమళ, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, మున్సిపల్ అధికారులు, టీడీపి నాయకురాలు వెంకటలక్ష్మి, విజయలక్ష్మి,చెన్నమ్మ, అరుణ ,మెప్మా సిబ్బంది మరియు ఆర్పీ లు,తదితరులు పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం 16 మార్చి, 2025

# దర్శనం వాటా కోసం డిష్యుం డిష్యుం

### రోడ్డెక్కిన దళారీల వాటాల బాగోతం

**శ్రీకాళహస్తి మార్చి 15సూర్య న్యూస్ :** వైసీపీ పాలనలో భ్రష్టు పట్టిన ఆలయాన్ని గాడిలో పెట్టాం... దళారులను పూర్తిగా అరికట్టేశాం... సంస్కరణలు తీసుకొచ్చాం... హుండీ ఆదాయం అమాంతం పెంచేశాం. అన్నీ మా వల్లే జరిగాయి జరుగుతున్నాయి అని కూటమి నాయకులు, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అధికారులు డప్పులు వాయించుకుంటున్నారు. అయితే దళారుల దందా వాటాల పంపకాల్లో తేడా రావడంతో వీధికెక్కిన సంఘటన రెండు రోజుల క్రితం శ్రీకాళహస్తి పట్టణంలో జరిగింది. ఈ సంఘటన గురించి తెలుసుకున్న శ్రీకాళహస్తి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. రాజకీయ పార్టీలకు చెందిన వారే కాకుండా గత ప్రభుత్వ హయాంలో కూడా ఆలయంలో దళారీలుగా చేసినవారు, కొందరు ఎస్పీఎఫ్ సిబ్బంది, కొందరు హెూం గార్డులు, కొందరు సెక్యూరిటీ సిబ్బంది, కొందరు దేవస్థానం సిబ్బంది ఇప్పటికీ ఆలయంలో దళారులుగా చెలామణి అవుతున్నారు. ఇందుకు తాజా ఉదాహరణ నిదర్శనం. ఆలయంలోని అన్నదానంలో పనిచేసే ఒక తాత్కాలిక ఉద్యోగి రెండు రోజుల క్రితం ఆలయంలోకి కొందరు భక్తులను దర్శనానికి తీసుకెళ్లాడు. ప్రవేశం టికెట్టు లేకుండా తీసుకెళ్లి దర్శనం చేయించాడు. (ప్రవేశం టికెట్ లేకుండా దర్శనానికి తీసుకెళితే కొందరికి వాటా ఇవ్వాలి) అయితే ప్రవేశ టికెట్టు లేకుండా దర్శనం చేయించినందుకు తమకు రావాల్సిన వాటా గురించి కొందరు హెూంగార్డులు కొందరు సిబ్బంది ఆ ఉద్యోగిని నిలదీశారు. అతను వారికి వాటాలు ఇవ్వలేదు. దీంతో వాటాల చెల్లింపులు విషయం రోడ్డుపైకి వచ్చింది. పట్టణంలోని బీపీ అగ్రహారం వద్ద రాత్రిపూట రోడ్డుపై ఉండిన ఆ ఉద్యోగిపై ముగ్గురు హెూం గార్డులు, ఒక దేవస్థానం ఉద్యోగి చిత్తుగా తాగి దాడి చేశారు. ఈ దాడిలో అతనికి గాయాలయ్యాయి. ఈ ఘటనపై ఆ ఉద్యోగి శనివారం ఈవోకు ఫిర్యాదు చేశారు.

# ముక్కంటి సేవలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి మార్చి 15సూర్య న్యూస్ :** జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శనివారం ఎచ్చెర్ల శాసనసభ్యులు ఈశ్వరరావు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు,




స్థానిక బీజేపీ నేతలు ఈయనకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు రాఘవనాయుడు, కుప్పం హరీష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సజ్జ హరీష్, పీఆర్వో సాయి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు వెంకటేష్,రు, పట్టణ ప్రధాన కార్యదర్శి కటికం చంద్రశేఖర్, సక్క హరీష్, రవి రాయల్ తదితరులు పాల్గొన్నారు.


# ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలి

### ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతి లాల్ దండే

**కర్నూలు మార్చి 15 సూర్య న్యూస్ :** ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని జిల్లా ఇన్చార్జి ఆఫీసర్, రహదారులు, భవనాలు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతి లాల్



దండే ప్రజలకు విజ్ఞప్తి చేశారు.నగరం లోని కొండారెడ్డి బురుజు ఎదురుగా ఉన్న ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం గురించి అవగాహనా





కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమం లో జిల్లా ఇన్చార్జి ఆఫీసర్ మరియు రహదారులు, భవనాలు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే, జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య, ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ 30 ఏళ్ల క్రిందట మన ఇంటికి పెద్దవారు వచ్చినప్పుడు గొడుగు, చేతి సంచి, ఇత్తడి మరచెంబు తో వచ్చేవారని, ప్రస్తుత కాలంలో అవన్నీ వెళ్లిపోయి, వాటి స్థానంలో ప్లాస్టిక్ ఆక్రమించి, ప్లాస్టిక్ సంచులు , ప్లాస్టిక్ నీటి బాటిళ్లు వచ్చాయన్నారు.ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను ఆయన వివరిస్తూ, ప్లాస్టిక్ కొన్ని వందల సంవత్సరాల తరువాత కూడా నిర్వీర్యం కాకుండాఅలాగేఉండిపోతుందన్నారు..అందువల్ల ప్లాస్టిక్ అవశేషాలు మనం తినే అన్ని రకాల ఆహార పదార్థాల లో చేరి, చాలా రకాల జబ్బులు వస్తున్నాయని తెలిపారు.కాబట్టి ప్లాస్టిక్ ను మన దైనందిక జీవితం నుండి నిషేధించుకోవాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా మానేయాలన్నారు. ప్లాస్టిక్ ను భూమిపై పడవేయకుండా తిరిగి ఉపయోగించుకునే విధంగా చర్యలు కూడా చేపట్టాలని, మార్కెట్ కు వెళ్ళినప్పుడు చేతి సంచిని తీసుకుని వెళ్లాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా మూడవ శనివారం ఒక్కో అంశంతో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, ఇందులో భాగంగా ఈ రోజు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నివారించండి- పునర్వినియోగాన్ని ప్రోత్సహించండి అన్న అంశంతో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలు ,వార్డులలో నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి, జీవరాశులకు, ఆరోగ్యానికి చాలా నష్టం కలుగుతుందన్నార..ప్లాస్టిక్ దుష్ప్రభావం సముద్ర జలాలను కూడా ప్రభావితం చేస్తోందని, ప్లాస్టిక్ వల్ల నేల, నీరు కలుషితం అవుతున్నాయని తెలిపారు...ప్లాస్టిక్ దుష్ప్రభావాలు ఆహారంపై కూడా పడడం వల్ల క్యాన్సర్ లాంటి జబ్బులు వస్తున్నాయని కలెక్టర్ తెలిపారు.. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి, పర్యావరణాన్ని కాపాడటం మన బాధ్యత అని కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు.అనంతరం ప్రిన్సిపల్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా సమావేశంలో పాల్గొన్న ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించి, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తయారుచేసిన ప్లాస్టిక్ ఫ్రీ భోజన ప్లేట్లు,నేలను శుభ్రం చేసే ప్లాస్టిక్ ఫ్రీ మాప్ లు తదితర వస్తువుల ప్రదర్శనను తిలకించారు..తదుపరి ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో మొక్కలు నాటి, కొండా రెడ్డి బురుజు దగ్గర స్వచ్ఛతా కార్యక్రమం లో పాల్గొని రోడ్లను శుభ్రపరిచారు.సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు,రోడ్లు భవనాల శాఖ ఎస్.ఈ. మహేశ్వర రెడ్డి ,ఈఈ సురేష్ , డి. టి.సి శాంతి కుమారి ,ఆర్.టి.ఓ బర్హత్ చౌహాన్, , హెల్త్ ఆఫీసర్ విశ్వేశ్వర రెడ్డి, కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్ ,పత్తికొండ ఆర్డీవో భరత్ నాయక్, సంబంధిత అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# భారతీయ జీవన విధానంలో మొట్టమొదటి ఆరాధ్యుడు గీత కులస్తుడు

### గీత కులాలకు సముచిత స్థానం కల్పించాలి...బ్యాంకుతో సంబంధం లేకుండా చెక్ రూపంలో సబ్సిడి ఎమౌంట్ ఇవ్వాలి...ప్రభుత్వమే ఇన్స్యూరెన్స్ కల్పించాలి

**కొత్తపేట మార్చి15 సూర్య న్యూస్:** కొత్తపేట మండలంలో కేంద్ర భారతీయ గీత కులాల సమాఖ్య సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టపర్తి సూర్య చంద్రరావు అధ్యక్షతన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో కేంద్ర భారతీయ గీత కులాల సమాఖ్య సంఘం ప్రెసిడెంట్ డి వి వి సత్యనారాయణ,కేంద్ర భారతీయ గీత కులాల సమాఖ్య సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీరామ చంద్ర మూర్తి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరములుగా అస్తవ్యస్థంగా వున్న రాష్ట్ర గీత కులాలను దృష్టిలో వుంచుకొని అప్పటి వరకు ప్రభుత్వ పరంగా నడిపిన లిక్కర్ పాలసిని ప్రైవేట్ పరంచేసి,మా గీత కులాలకు 10% రిజర్వేషన్ కల్పించినందుకు మీకు ధన్యవాదములు తెలిపారు.వీటిని సొసైటీలకు కేటాయిస్తే మరింత పేదవారికి లబ్ది చేకూరుతుందనీ మీ బృందం ఆరు రాష్ట్రాలు సందర్శించి వాటిలో ఐ.యం.ఎఫ్.ఎల్. ను, అదేవిధంగా ఎఫ్. ఎల్.ను సముచిత రేట్లకు కేటాయించి నందులకు ధన్యవాదములు తెలిపారు. మీ గత ప్రభుత్వ హాయంలో జి.ఓ. నెం. 560, తేదీ 9-7-1996న ఇచ్చి ప్రతీ మండలంలో గీత కులాల కొరకు ఐదు ఎకరాలు కేటాయించాలని నిర్ణయించి ఇప్పటి వరకు అమలుజరుపులేదాని వాటిని అమలు జరుపాలన్నారు. అదేవిధంగా జి.ఓ. నెం.693, నీరా ప్రాజెక్ట్ ను దృష్టిలో వుంచుకొని మా గీత కులాలకు మరింత న్యాయం చేకూర్చవలసినదిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.సిఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్,మంత్రి సుభాష్ లకు వ్రాతపూర్వకంగా మెమోరాండం అందిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఉన్న గీత కులాల వారికి 9 వేల కోట్ల రూపాయిలతో కార్పోరేషన్ ఏర్పాటు చేయుట, కార్పోరేషన్ డైరెక్టర్లుగా 5 గురు పురుషులు, 5 గురు స్త్రీలను, బోర్డు మెంబర్లుగా నియమించుటకు చర్యలు తీసుకొవాళ్ళన్నారు. జనాభా ప్రాతిపాధిక రాష్ట్రంలో అత్యధికంగా వున్న గీత



కులాలలకు చెందిన శెట్టిబలిజ, గౌడ, ఈడిగ, శ్రీశయన, యాత కులస్తులకు తూర్పు గోదావరి జిల్లా. పశ్చిమ గోదావరిజిల్లా, విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం, కృష్ణా, గుంటూరు, చిత్తూరు, అనంతపురం జిల్లాలో ఇకపై 18 అసెంబ్లీ స్థానాలు, 5 పార్లమెంటు స్థానాలు, 5 ఎమ్.ఎల్.సి. స్థానాలు కేటాయించలని కోరారు.ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పోరేషన్లో నమోదు అయిన వారందరికి బ్యాంకుతో సంబంధం లేకుండా చెక్ రూపంలో సబ్సిడి ఎమౌంట్ మంజూరు చేయాలని తెలిపారు.గీత కార్మికులకు చెందిన వృత్తిపరమైన మత్తు పానీయాల స్థానే అబ్కారీ వ్యవస్థ వచ్చి ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమై వృత్తికోల్పోయినందుకు బ్రాందీ, సారా, కల్లు షాపులలో సగం మా గీత కులస్థులకే ఇవ్వాలన్నారు.జాతీయ రహదారులకు ఇరువైపులా తాడి, కొబ్బరి, ఈత చెట్లు నాటి వాటి సంరక్షణ బాధ్యతను మాకే నిధులు కేటాయించి పచ్చదనానికి తోడ్పడాలి.అలాగే మహిళలకు తాటి, ఈత, కొబ్బరి ఉత్పత్తులు తినుబండారాలను తయారు చేయు పరిశ్రమలను, పీచు పరిశ్రమలను నెలకొల్పుకొనుటకు ప్రభుత్వ పరంగా సబ్సిడీలతో కూడిన ఋణములను పంపిణీ చేయాలన్నారు.గీత కులస్థులు జీవనోపాధి కొరకు ఆంధ్రప్రదేశ్లో శ్రీకాకుళం, విజయనగరం, చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం పరిసర శెట్టిబలిజలకు బి.సి. కులధృవీకరణ పత్రములు ఇచ్చుటలేదు. కావున ఆంధ్రప్రదేశ్ లోని ఏ మారు ప్రాంతాలకు వెళ్ళినా వారికి బి.సి. కులధృవీకరణ పత్రాలను ఎటువంటి ఇబ్బందులు పెట్టకుండా అందజేయవలెను. మరియు తెలంగాణ ప్రభుత్వంతో చర్చించి అక్కడ అన్ని రాష్ట్రములలో ఉన్న శెట్టిబలిజ కులస్థులను బి.సి. కులాస్తులుగా గుర్తించి వారికి కూడా బి.సి.. కులధృవీకరణ పత్రములను అందజేయుటకు మీ సహకారం అందించవలసినదిగా కోరారు.విదేశీ విద్యకు సబ్సిడితో కూడిన ఆర్థిక సహాయం బ్యాంకు ద్వారా అందజేయాలాన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను మా గీత కులస్తులకు అందేటట్లు చర్యలు తీసుకొనుట. గీతకులస్థులు ఎవరైనా ప్రమాదంలో మరణించిన 20 లక్షలు ఎక్స్ గ్రేషియా తక్షణం చెల్లించుట, అంగవైకల్యాన్ని బట్టి 2 నుండి 5 లక్షలు మంజూరు చేయుట,కల్లు, నీరా మత్తు పానీయాలు కావని అవి ఆరోగ్య పానీయాలు అని, సైన్స్ పరంగా నిరూపించినప్పటికీ ప్రభుత్వ పరంగా ప్రకటన చేసి వాటిని మా గీతకులస్తులతో వ్యాపారం చేసుకొనుటకు తగిన విధంగా సహకరించుట, ప్రతీ జిల్లాలోని ప్రధాన కేంద్రాలలో గీత కులస్తులకు వివాహాది శుభకార్యాలకు సామాజిక వర్గ కార్యక్రమములకు 5 కోట్లతో "గీతభవన్" ప్రభుత్వ పరంగా నిర్దేశించాలి. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 2 కోట్ల రూపాయిలతో వివిధ సామాజిక కార్యక్రమాలకు "గీత భవన్" లను నిర్మించాలనీ తెలిపారు.

# వేసవిలో సేద తీరటానికి చలివేంద్రం ఏర్పాటు


**హెూళగుంద మార్చి 15 సూర్య న్యూస్:** వేసవికాలంలో ప్రజలు సేద తీర్చడం కోసం అలాగే వేసవి నందు నీటి దప్పికతో ఉన్నవారికి దాహం తీర్చడం కోసం తుంగభద్ర బోర్డు ఎల్లెల్సీకి



కాలువ డిసీ ఛైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్ సహకారంతో మండల కేంద్రంలోని స్థానిక వాల్మీకి సర్కిల్ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి తాసిల్దారు నిజాముద్దీన్, మాజీ సర్పంచ్ రాజా పంపన్న గౌడ్, మిక్కిలినేని శ్రీనివాసులు, విజయ్,దుర్గా ప్రసాద్, కన్నారావు, పంచగుండుగ వెంకటేష్, ఎస్ ఎం సి ఛైర్మన్ ద్వారకానాథ్ ఆచారి, బిజెపి నాయకులు ప్రసాద్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. చలివేంద్రం ప్రారంభోత్సవం అనంతరం వక్తలు మాట్లాడుతూ ఎల్లెల్సీ డిసి ఛైర్మన్ వెంకట శివప్రసాద్ సహకారంతో గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని అందులో భాగంగానే చలివేంద్రం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అలాగే మరి నీ సేవ కార్యక్రమాలు చేయటం కోసం మిగిలినేని వెంకట శివప్రసాద్ ఏ విధంగానైతే సహాయ సహకారాలకు ముందుంటారు యువత కూడా ఆయనను చూసి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పెద్ద గొనేహాలు వీర నాగప్ప, సినిమా మంగయ్య, వి.శేషు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ పార్టీ, వైయస్ జగన్ కోసం కష్టపడి పని చేస్తా...సయ్యద్ హుస్సేన్

**తుగ్గలి మార్చి 15సూర్య న్యూస్ :** వైసిపి పార్టీ కోసము వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి కోసం కష్టపడి పని చేస్తానని తుగ్గలి మండల ఎగ్జిక్యూటివ్ నెంబర్ రాంపురం కొట్టాల



సయ్యద్ హుస్సేన్ అన్నారు. శనివారము ఆయన మాట్లాడుతూ తనకు మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్గా ఎందుకు చేసిన పత్తికొండ మాజీ శాసనసభ్యులు కంగాటి శ్రీదేవికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసమే పని చేసే వారిని ఎంపిక చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. అందుకు వైసిపి సీనియర్ నాయకులకు ఆయన అభినందనలు వ్యక్తం చేశారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడతానని అందరికీ అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలకు పాల్గొంటూ పార్టీని బలోపేతం చేస్తానని సయ్యద్ హుస్సేన్ ఈ సందర్భంగా తెలిపారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి ఆరోగ్యంగా జీవించండి

### ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం:ఎంపీడీవో అల్లా బకాస్

**చిప్పగిరి మార్చి 15 సూర్య న్యూస్** ప్లాస్టిక్ ను నిషేధించి ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా జీవించాలని చిప్పగిరి ఎంపీడీవో అల్లా బకాష్ పేర్కొన్నారు. శనివారం స్వర్ణాంధ్ర,స్వచ్ఛ ఆంధ్ర





కార్యక్రమంలో భాగంగా చిప్పగిరి, నెమకల్లు , గ్రామాలలో ఎంపీడీవో అల్లా బకాష్, పిఓపిఆర్డి బాలన్న ఆధ్వర్యంలో సచివాలయ ఉద్యోగులు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు,




ఏఎన్ఎంలు,గ్రామస్తులతో కలిసి గ్రామాల్లో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన నిర్వహించారు. అనంతరం సచివాలయం నుండి చిప్పగిరి బస్టాండ్ నాలుగు రోడ్ల కూడలి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ, నినాదాలతో నిర్వహించి, ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ నిషేదించాలని ప్రతిజ్ఞ చేశారు. నేమ్మకల్ గ్రామంలో స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా రోడ్లు ఉడ్చి ప్రజలకు అవగాహన చేపట్టారు. గ్రామస్తులు మీ వంతుగా ప్లాస్టిక్ నిషేధించి, క్యాన్సర్ వ్యాధితో పాటు తదితర వ్యాధులు బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి ఎంపీటీసీ ఎల్లంకి రజిని, టిడిపి నాయకులు జనార్ధన్ స్వామి, బోగేష్ స్వామి,చిప్పగిరి పంచాయతీ కార్యదర్శి ప్రమీల, మహిళా మండల అధ్యక్షురాలు అనంతమ్మ, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి:జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**హిందూపురం మార్చి 15సూర్య న్యూస్** నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనిజిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పేర్కొన్నారు. శనివారం హిందూపురంలోని జిల్లా ప్రధాన ఆసుపత్రి నందు సమావేశ మందిరంలో జిల్లా హిందూపురం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డిసియచ్ ఓ తిపేంద్ర నాయక్, హిందూపురం జిల్లా ఆసుపత్రి సూపర్డెంట్ లింగన్న, హిందూపురం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, ఆర్ ఎం ఓ డేవిడ్, కమిటీ మెంబర్లు విద్యాసాగర్, శ్రీదేవి, లక్ష్మీ నరసింహ, ఎన్టీఆర్ వైద్య సేవ ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధికి అనేక పనులకు ఈరోజు ఆమోదించడం జరిగిందని, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. అత్యవసర చికిత్స విభాగంలో వైద్యులు, మరియు వైద్య సిబ్బంది 24 ఐ 7 విధులు నిర్వహించాలని తెలిపారు. ఆసుపత్రిని పరిసరాలు మరియు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తె లిపారు. ఎన్టీఆర్ వైద్య సేవలు, స్పెషలిస్ట్ డాక్టర్లు ద్వారా ఇంకా మెరుగ్గా రోగులకు సేవలందించి దాని ద్వారా వచ్చిన ఫండ్స్ ను హాస్పిటల్ అభివృద్ధికి మరియు పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. శిశు మరణాలు మరియు మాతృ మరణాలు మెరుగైన వైద్య సేవలు అందించి శిశు మాతృ మరణాలు తగ్గించే విధంగా వైద్య సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. ఓపి మరియు ఐపి సేవలు మెరుగుపరచాలని



తెలిపారు. చిన్న చిన్న జబ్బులకు అనవసరమైన రిఫరెన్స్ చేయకుండా జిల్లా ఆసుపత్రిలోనే వైద్యం అందించే విధంగా సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. క్రిటికల్ కేర్ బ్లాకును ఏపియంఐ యస్ డి సి ద్వారా సివిల్ వర్క్స్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని తెలిపారు. నూతన భవనాన్ని 2025 సంవత్సరం సెప్టెంబర్ నాటికి నాటికి పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కమిటీ మెంబర్లు కూడా ఆసుపత్రిని నిరంతరం సందర్శించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు గురించి మీ నుంచి సలహాలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రి మ్యాపును ఆసుపత్రి ప్రవేశం ద్వారా ప్రదర్శించాలని తెలిపారు. ఆసుపత్రికి సంబంధించిన సిటిజన్ చార్టును ప్రదర్శించాలి. ఎన్టీఆర్ వైద్య సేవలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి, ఆసుపత్రి లోని ప్రతి ఒక్క డాక్టర్ సాయంత్రం నాలుగు గంటల వరకు కచ్చితంగా విధులు పాటించాలని తెలిపారు, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, మగవారికి, స్త్రీలకి, ప్రత్యేక ఒపి కౌంటర్లు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి తగిన చర్యలు టెక్నాలజీస్ పరంగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా ప్రసూతి వైద్య సేవలు, అదనపు పడకల ఏర్పాటుకు సంబంధించి పరిశీలించి ఎటువంటి చర్యలు ప్రతి రోజు ఇక్కడికి వచ్చే పెషేంట్లకు నిత్యం అందించే వైద్య సేవలు మరింత మెరుగు పరిచడానికి కృషి చేస్తున్నామన్నారు. ఆసుపత్రిలో వాహనాల పార్కింగ్ స్థల సేకరణ పరిశీలించుచున్నామని తెలిపారు, రోగుల వైద్య సేవలో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కి కృషి చేస్తున్నామన్నారు.అన్న క్యాంటీన్ ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో అన్న క్యాంటీన్ నందు 5 రూపాయలకే భోజనం సదుపాయాలను ఎలా ఉన్నాయో భోజనం ప్రియులను ఆరా తీసిన జిల్లా కలెక్టర్ అడగగా నాగేష్, రమేష్, సంతృప్తికరంగా ఉందని సమాధానం చెప్పారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.